అక్రమ కేసులకు అడ్డుకట్టవేయాలి

బాపట్ల జిల్లా ఎస్పీతో అద్దంకి వైసీపీ పరిరక్షణ సమితి నేతలు

విశాలాంధ్ర-అద్దంకి : అద్దంకి నియోజకవర్గానికి చెందిన వైసీపీ నేత తమపై రక్షసాధింపు చర్యగా అక్రమ కేసులు పెడుతున్నారని వాటికి అడ్డుకట్ట వేయాలని నియోజకవర్గ వైసీపీ పరిరక్షణ సమితి నాయకులు టీటీడి చైర్మన్ వైవీ సుబ్బారెడ్డి సూచనల మేరకు గురువారం బాపట్ల జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్‌ను కలసి వినతిపత్రం అందజేశారు. ఎస్పీ వకుల్ జిందాల్ సమస్యను పరిష్కరిస్తానని హామీ ఇచ్చినట్లు వైసీపీ పరిరక్షణ సమితి నాయకులు తెలియజేశారు. ఎస్పీని కలసిన వారిలో వైసీపీ పరిరక్షణ సమితి నాయకులు సింగరకొండ శ్రీప్రసన్నాంజనేయస్వామి దేవస్థానం ట్రస్టుబోర్డు చైర్మన్ కోట శ్రీనివాస కుమార్, జాగర్లమూడి యల్లమందరావు, కుందుర్తి రాఘవరెడ్డి, పమిడిపాడు సుబ్బయ్య ఉన్నారు.

విశాలాంధ్ర
ప్రకాశం, బాపట్ల జిల్లాలు

మంత్రి ఆదిమూలపు సురేష్‌ని పరామర్శించిన మాజీమంత్రి శిద్దా

విశాలాంధ్ర-మార్కాపురం : మార్కాపురం జార్జి ఇంజినీరింగ్ కళాశాలలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖమాత్యులు డాక్టర్ ఆదిమూలపు సురేష్ మాతృమూర్తి శ్రీమతి చెరుకూరి థెరీసమ్మ సంస్మరణ సందర్భంగా రాష్ట్ర మంత్రి ఆదిమూలపు సురేష్‌ని రాష్ట్ర మాజీమంత్రి, వైస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు శిద్దా రాఘవరావు గురువారం పరామర్శించారు.

14 నుంచి చెడుగుడు పోటీలు

విశాలాంధ్ర-నాగులుప్పలపాడు : మండలంలోని అమ్మనబ్రోలు గ్రామంలో సంక్రాంతి పర్వదినం సందర్భంగా రాష్ట్రస్థాయి ఆహ్వాన చెడుగుడు పోటీలు ఈ నెల 14 నుంచి 17 వరకు నిర్వహించనున్నట్లు నిర్వాహకులు కాట్రగడ్డ శ్రీనివాసరావు తెలిపారు. గ్రామ వైసీపీ ఆధ్వర్యంలో ఈ పోటీలు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ పోటీలలో మొదటి ఆరు బహుమతులు వరసగా రూ.50వేలు, రూ.40 వేలు, రూ.30వేలు, రూ.20వేలు, రూ.15వేలు, రూ.10 వేలు అందజేయనున్నట్లు తెలిపారు. ప్రతిరోజు సాయంత్రం 3 గంటల నుంచి సాయంత్రం 8 గంటల వరకు ఈ కార్యక్రమం జరుగుతుందన్నారు. పూర్తి వివరాలకు కమిటీ సభ్యుల నంబర్లను 9492929966, 9441744237 సంప్రదించవల సినదిగా కోరారు.

అద్దంకి పోవాలంటే అవస్థలే..

- కరోనా సమయంలో నిలిచిన ఆర్టీసీ బస్సు
- పునరుద్ధరించాలని కోరుతున్న గ్రామస్తులు

విశాలాంధ్ర-నాగులుప్పలపాడు : మండలంలోని ఉప్పుగుండూరు గ్రామం నుంచి అద్దంకి పోవడానికి ప్రజలు తీవ్ర అవస్థలు పడుతున్నారు. గతంలో అద్దంకి నుంచి నేరుగా ఉప్పుగుండూరుకు బస్సు సర్వీస్ ఉండేది. అయితే కరోనా నేపథ్యంలో ఈ సర్వీసును నిలిపేశారు. దీంతో అద్దంకి పోయే వారు నిత్యం రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. నిత్యం కూరగాయల వ్యాపారులు, చిరు వ్యాపారులు, పలువురు ఉద్యోగులు, ఈ బస్సు సర్వీసును వినియోగించుకుంటున్నారు. ఉదయం వేళలో 7.30కు ఒక పర్యాయం, సాయంత్రం వచ్చే సమయంలో ఒక పర్యాయం ఈ సర్వీసు నడిచేది. అయితే ప్రస్తుతం దీన్ని రద్దు చేయడంతో స్థానికులు తీవ్ర అవస్థలు పడుతున్నారు. అద్దంకి పోవడానికి నాగులుప్పలపాడు వెళ్లి, అక్కడి ఉంచి ప్రైవేటు వాహనాల్లో పమిడిపాడు వెళ్లి ఆ తర్వాత అద్దంకి వెళ్లాల్సిన పరిస్థితి ఉంది. ఇక బి.నిడమనూరు మీదగా వెళ్లినా చుట్టూ తిరిగి పోవాల్సిన పరిస్థితి ఉంది. ఆర్టీసీ అధికారులు ఇప్పటికైనా స్పందించి సర్వీసును పునరుద్ధరించాలని గ్రామస్తులు కోరుతున్నారు.

ఆరోగ్యశ్రీ సేవలు ఉపయోగించుకోవాలి

విశాలాంధ్ర-కొరిశపాడు : మండలంలోని రావినూతల గ్రామంలో ఇంటింటికి వైద్య సేవ పరీక్షలు నిర్వహించి 18 సంవత్సరాల వయసులో ఉన్న ప్రతి ఒక్కరు ఆరోగ్య సమస్యల మీద అవగాహనతో ఉండాలని డాక్టర్ కే.అనీష్ అన్నారు. ఆయన మాట్లాడుతూ డాక్టర్ వైఎస్ఆర్ ఆరోగ్య సంచార వాహనం పరీక్షలను అందరూ వినియోగించు కోవాలి కానీ కోరారు. ఈ కార్యక్రమంలో రావినూతల విలేజ్ క్లినిక్ సిబ్బంది మరియు మీడ్ లెవెల్ హెల్త్ వర్కర్స్ శ్వేత, రోజా ఆశ వర్కర్స్ అంగన్వాడి వర్కర్స్, వైద్య పరీక్షల పర్యవేక్షకుడు ఎస్ శ్రీనివాస్‌రావు పాల్గొన్నారు.

పశు వైద్య శిబిరం ప్రారంభం

విశాలాంధ్ర-చీమకుర్తి : చీమకుర్తి మండలంలోని ఏలూరివారి పాలెం గ్రామంలో చీమకుర్తి మండల అధ్యక్షుడు యద్దనపూడి శ్రీనివాసరావు చేతుల మీదుగా ఉచిత పశు వైద్య శిబిరం గురువారం ప్రారంభించారు. శిబిరంలో 56 పశువులకు గర్భకోశ వ్యాధులకు చికిత్స చేయడం జరిగింది. 136 దూడలకు నట్టల నివారణ మందును తాగించడం జరిగింది. ప్రాంతీయ పశు వైద్యాధికారి డాక్టర్ వెంకటరెడ్డి మాట్లాడుతూ సీజనల్ వ్యాధుల పట్ల రైతులు అవగాహన కలిగి ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వైసిపి వైసీపీ మండల కన్వీనర్ పవిడి వెంకటేశ్వర్లు గ్రామ సర్పంచ్ శ్రీమతి ఏలూరు శ్రీ లక్ష్మీ సురేష్ ఏలూరు సుబ్బారావు పల్లమల్లి గ్రామం పశువైద్య అధికారి డాక్టర్ శ్రీ సాయి వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్లు పాల్గొన్నారు.

ప్రజాస్వామ్య వ్యవస్థను నిర్వీర్యం చేస్తే సహించం

- 7న జీవో 1 ప్రతుల దగ్ధం
- వామపక్ష పార్టీల పిలుపు

మీడియా సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా వామపక్ష పార్టీల నాయకులు

విశాలాంధ్ర-ఒంగోలు : ప్రజాస్వామ్య వ్యవస్థను నిర్వీర్యం చేస్తే సహించమని చేయాలని వామపక్ష పార్టీలు హెచ్చరించాయి. ప్రజా హక్కులను కాలరాసే జీవో నెంబర్ ఒకటిని వ్యతిరేకిస్తూ ఈ నెల 7వ తేదీన జిల్లాలోని అన్ని మండల, నియోజకవర్గ కేంద్రాలలో నిర్వహించే జీవో ప్రతుల దగ్ధం కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని వామపక్ష పార్టీలు పిలుపునిచ్చాయి. స్థానిక మల్లయ్య లింగం భవనంలో గురువారం వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి ఎంఎల్ నారాయణ మాట్లాడుతూ జీవో నెంబర్ 1 జగన్ ప్రభుత్వం అప్రజాస్వామ్య పద్ధతిలో తీసుకువచ్చిందన్నారు. ఇది కేవలం రాజకీయ కక్ష సాధించేందుకు మాత్రమే అన్నారు. ప్రతిపక్షాల కార్యకలాపాలపై పోలీసు ఉక్కు మోపేందుకు ఈ జీవో ఉపయోగపడు తుందన్నారు. కేవలం కందుకూరు, గుంటూరు ఘటనలను దృష్టిలో పెట్టుకొని జగన్ ప్రతిపక్షాలు ఎటువంటి సభలు సమావేశాలు నిర్వహించుకోకుండా అడ్డుకు నేందుకే ఈ జీవో తెచ్చారన్నారు. శాంతి భద్రతలు కాపాడాల్సిన పోలీసులు మీటింగ్ లకు పర్మిషన్ లు ఇవ్వడం ఏంటని ప్రశ్నించారు. ఈపాటికే ముఖ్యమంత్రి, మంత్రుల కార్యక్రమాలకు ప్రజలను ఇబ్బందులు గురి చేస్తున్నారన్నారు. వారి కార్యక్రమాలు ఉన్నప్పుడు షాపులను మూసి వేయించడం, రోడ్లపై జనాల్ని రానివ్వకుండా చేయటం, ప్రతిపక్ష నాయకులను ఆగస్టు చేయించడం పరిపాటిగా మారిందన్నారు. ప్రభుత్వంపై వ్యతిరేకతతో రోజురోజుకు ప్రజలలో పెరుగుతున్న అసంతృప్తిని ప్రశ్నించ కుండా ఉండేందుకే ఈ చీకటి జీవో ని రాష్ట్ర ప్రభుత్వం తెచ్చిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈపాటికి లోకేష తన పాదయాత్రను ప్రకటించగా, పవన్ కళ్యాణ్ తన బస్సు యాత్రను కూడా ఖరారు చేశారు.

ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా రాష్ట్ర వ్యాప్తంగా ప్రజలు, యువత, ఉద్యోగులు, ఉపాధ్యాయులు, నిరు ద్యోగులు, విద్యార్థులు ఉద్యమాలు చేసేందుకు సన్నతమయ్యారు. ప్రభుత్వ జీవోకు వ్యతిరేకంగా ఈనెల 7వ తేదీన ఒంగోలు నగరంలో మల్లయ్య లింగం భవనం నుండి కలెక్టరేట్ వరకు వామపక్షాల ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహిస్తామన్నారు. తధానంతరం జీవో నెంబర్ ఒకటి ప్రతులను దగ్ధం చేసే కార్యక్రమం కలెక్టరేట్ వద్ద నిర్వహిస్తున్నట్టు తెలిపారు. జిల్లాలోని వామపక్ష పార్టీల కార్యకర్తలతో పాటు, ప్రజాస్వామ్యకవాదులు, మేధావులు, ప్రజలు విరివిగా పాల్గొని ఈ కార్యక్రమాలను జయప్రదం చేయాలని కోరారు. సిపిఎం జిల్లా కార్యదర్శి హనీఫ్ మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రతిపక్షాల గొంతు నొక్కేందుకు ప్రభుత్వం జీవో నెంబర్ ఒకటిని తెచ్చింది అన్నారు.

ఎప్పటికీ రాష్ట్ర వ్యాప్తంగా ఎటువంటి పాదయాత్రలు చేయకుండా, ఉద్యమాలు చేయకుండా, ఎవరు ప్రశ్నించ కుండా పోలీసులు చేత నిర్బంధాలు, అరెస్టు చేయించి రాష్ట్ర ప్రభుత్వం ప్రజా ఉద్యమాలపై ఉక్కు పాదం మోపుతుందన్నారు. వైయస్ రాజశేఖర్ రెడ్డి హెలికాప్టర్ ప్రమాదంలో మరణించారని జగన్ హెలికాప్టర్ ఎక్కటం మానివేశారా అని ప్రశ్నించారు. రెండు ఘటనలలో ప్రధానంగా పోలీసు వైఫల్యం, ప్రభుత్వ వైఫల్యం ఉందన్నారు. దీనిని కప్పిపుచ్చుకునేందుకే జీవో నెంబర్ 1ని ఆగమేఘాల మీద జగన్ తెచ్చారన్నారు. ఈనెల 7న నిర్వహించే జీవో ప్రతుల దగ్ధం కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు. సిపిఐ ఎంఎల్ జిల్లా నాయకురాలు లలిత కుమారి మాట్లాడుతూ ఇప్పటికే ప్రతిపక్షాలు ఎటువంటి ప్రభుత్వ వ్యతిరేక కార్యక్రమాలు చేయకుండా పోలీసులు చేత అడ్డు కుంటుం దన్నారు. సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ జిల్లా కార్యదర్శి సాగర్ మాట్లాడుతూ రాష్ట్రంలో జగన్ నియంత పాలన సాగిస్తున్నారన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం ఈ చీకటి జీవోను వెనక తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో ప్రజలు తగిన బుద్ధి చెబుతారని హెచ్చరిం చారు. ఈ సమావేశంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఆర్ వెంకట్రావు, ఒంగోలు నగర కార్యదర్శి పివిఆర్ చౌదరి, సిపిఎం జిల్లా నాయకులు కంకణాల ఆంజనేయులు, సిపిఐ ఎంఎల్ నాయకులు ఎంఎస్ సాయి, సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ నాయకులు రమేష్ తదితరులు పాల్గొన్నారు.

దళితులను దగా చేసిన వైసీపీ ప్రభుత్వం

టీడీపీ ఇన్‌చార్జ్ కందుల

విశాలాంధ్ర-కొనకనమిట్ల : దళితుల ఓట్లతో గద్దెనెక్కిన వైకాపా ప్రభుత్వం దళితులను దగా చేసిందని మార్కాపురం టిడిపి ఇన్చార్జి మాజీ ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి అన్నారు. గురువారం రాత్రి ఇదేం కర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో భాగంగా గురువారం రాత్రి మండలంలోని బచ్చల కూరపాడు ఎస్సీ కాలనీ గొట్ల గట్టు పంచాయితీలోని వెలుగొండ్రాయిడ్పల్లి ఎస్సీ కాలనీలలో పర్యటించి మాట్లాడారు. గత ప్రభుత్వంలో ఎస్సీ కార్పొరేషన్ ద్వారా సబ్సిడీ రుణాలను అందించా రని వైకాపా ప్రభుత్వంలో దళితుల సంక్షేమాన్ని మరిచారని విదేశీ విద్య పథకం కూడా మరిచారన్నారు వెలుగొండ ప్రాజెక్టుకు నిర్మాణ పనులు కూడా ఆగిపోయాయన్నారు. రానున్న ఎన్నికల్లో అన్ని వర్గాల వారి ఏకమై వైకాపా దోపిడి రాజ్యాన్ని కూల్చాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షుడు ఏం బాబురావు ఏఎంసీ మాజీ చైర్మన్ చెప్పిన రామలింగయ్య మాజీ అధ్యక్షుడు కనకం నరసింహారావు గొట్లగట్టు సర్పంచి పెరికే సుకుదేవ్ టిడిపి సాంస్కృతిక విభాగం కార్యదర్శి సాల్మన్ తిరుపతిరెడ్డి బరిగా బాలయ్య వైసీపీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు ఇంటింటికి వస్తున్న కందులకు కాలనీవాసులు బ్రహ్మరథం పట్టారు.

జగన్‌ది నియంత పాలన

- చంద్రబాబు ప్రజాదరణ ఓర్వలేకే జీఓ 1 విడుదల
- టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు దామచర్ల ధ్వజం

విశాలాంధ్ర-ఒంగోలు : జగన్‌రెడ్డిది నియంత పాలన అని, ఆయన మనసులో అనుకున్నదే చేస్తున్నారే తప్ప, అది ప్రజలకు మంచా చెడా అని అలోచించరని, రాజ్యాం గానికి విరద్ధంగా, ప్రజాభిప్రాయానికి వ్యతిరేకంగా జగన్ పాలన సాగు తుందని, ప్రజాసమస్యలపై ప్రతిపక్షాల నిలదీతను ఎదుర్కోలేకే జగన్ జీఓ నంబర్ 1ని తీసుకువచ్చి, ప్రతిపక్షాల గొంతు నొక్కాలని చూస్తున్నారని టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే దామచర్ల జనార్థన్ ధ్వజమెత్తారు. స్థానిక టిడిపి కార్యాలయంలో గురువారం మీడియా సమావేశం నిర్వ హించారు. జనార్దన్ మాట్లాడుతూ కుప్పంలో ఏడుసార్లు ఎమ్మెల్యేలుగా, 14 సంవత్సరాలు ముఖ్యమంత్రిగా ఉండి, 40 సంవత్సరాలు రాజకీయ అనుభవం కలిగిన, 25సంత్సరాలు ప్రతిపక్ష నాయకుడిగా ఉన్న చంద్రబాబును జీఓ నంబర్ 1 పేరుతో అడ్డుకోవటం దుర్మా ర్గమన్నారు. మాజీ మున్సిపల్ చైర్మన్ మంత్రి శ్రీనివాసరావు మాట్లాడుతూ దేశంలో ఎక్కువ కాలం పాలన చేసిన ప్రధాని ఇందిరాగాంధీకి నియంత పోకడల కారణంగా ప్రజల ఓడిం చారన్న విషయాన్ని గుర్తు చేశారు. ప్రజాస్వామ్య దేశంలో ప్రజలు వారి హక్కులను వినియోగించుకునే హక్కు ఉందన్నారు. ప్రజలను చంపి పాలన సాగించాలనే ఆలోచన ఏ నాయకుడికి రాదన్నారు. ఇటువంటి ఆలోచనలు క్రిమినల్స్‌కు మాత్రమే వస్తాయన్నారు. కందుకూరులో ఆదే స్థలంలో జగన్ సభను నిర్వహించిన విషయాన్ని గుర్తు చేశారు. టీడీపీ కార్యకర్తలను ఎంతగ అణచి వేయాలని చూస్తే అంతగా తిరుగుబాటు వస్తుందన్నారు. వచ్చే ఎన్నికలలో 175 సీట్లు కాదు, నీ సీటు కూడా గెలవలేవని జగన్‌ను హెచ్చ రించారు. స్వేచ్ఛగా తమ నిర్ణయాన్ని చెప్పుకునే హక్కు వుందన్నారు. రానున్న ఎన్నికలలో ప్రజలు వైసీపీకి తగిన బుద్ధి చెప్తా రన్నారు. సమవేశంలో టిడిపి నాయకులు వైవి సుబ్బారావు, కామేపల్లి శ్రీనివాసరావు, కొటారి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

మాట మీద నిలబడ్డాం

పింఛన్ల పంపిణీలో ఎమ్మెల్యే అన్నా

విశాలాంధ్ర-అర్ధవీడు : గత ఎన్నికల్లో ఇచ్చిన మాట మీద నిలబడ్డామని గిద్దలూరు నియోజక వర్గ ఎమ్మెల్యే అన్నా వెంకట రాంబాబు అన్నారు. స్థానిక ఎంపిడివో కార్యాలయ ఆవరణలో కొత్త పింఛన్ల పంపిణీ కార్యక్రమం గురువారం నిర్వహించారు. ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే మాట్లాడారు. అయన తన ప్రసంగాన్ని కొనసాగిస్తూ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను ముఖ్యమంత్రి వైఎస్ జగన్ తూచా తప్పకుండా అమలు చేస్తున్నారని తెలిపారు. ఒక చిన్న బటన్ నొక్కి రాష్ట్ర ప్రజలకు నేరుగా లబ్ధి చేకూరుస్తున్నారని స్పష్టం చేశారు. గత ప్రభుత్వంలో పింఛన్ల కోసం 28 లక్షల మందికి నెలకు 400 కోట్లు ఇస్తే జగనన్న ప్రభుత్వంలో 65 లక్షల మందికి ఇప్పుడు నెలకు 1800 కోట్లు ఇస్తున్నామన్నారు. గత పభుత్వంలో పింఛన్ల కోసం పడిగాపులు కాసే స్థితి నుండి జగనన్న పాలనలో వాలంటీర్ల వ్యవస్థ ద్వారా నేరుగా ఇంటి వద్దకే అందచేస్తున్నామన్నారు. అనంతరం మండలంలో కొత్తగా మంజూరైనా 116 క పింఛన్ లను ఎమ్మెల్యే అన్నా లబ్దిదారులకు అందచేశారు. ఈ కార్యక్రమం ఎంపిపి మేడూరి వెంకట్రావు, జెడ్పిటిసి చెన్ను విజయ, ఎంపిడివో టి వీరభద్రా చారి, మాజీ ఎంపిపి నన్నెబోయిన రవికుమార్ యాదవ్, మండలంలోని సర్పంచులు,ఎంపిటిసి సభ్యులు, పలువురు వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సంక్షేమ రాజ్యం జగనన్నతోనే సాధ్యం

ఎమ్మెల్యే కుందూరు నాగార్జునరెడ్డి

విశాలాంధ్ర-కొనకనమిట్ల : సంక్షేమ రాజ్యం మన ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్‌రెడ్డి తోనే సాధ్యమవు తుందని మార్కాపురం ఎమ్మెల్యే కుందూరు నాగార్జునరెడ్డి అన్నారు. గురువారం రాత్రి మండలంలోని వద్దమడుగు పంచాయతీల్లో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించి ఎమ్మెల్యే మాట్లాడారు. అవ్వ తాతలకు ఒంటరి మహిళలకు 2750 రూపాయలు పింఛను ఇస్తున్న ఘనత సీఎం జగనన్నకే దక్కుతుందన్నారు. ఈ దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా సంక్షేమ పథకాలు అమలు చేస్తూ 95 శాతం ఎన్నికల హామీలను చేశారన్నారు. గడపగడపకు తిరుగుతూ పింఛన్లు అమ్మబడి రైతు భరోసా వంటి పథకాలు అందుతున్నాయా లేదని అడిగి తెలుసుకున్నారు. సమస్యలు ఏమైనా ఉంటే తమ దృష్టికి తీసుకొని రావాలని కోరారు సంక్షేమ పథకాల కరపత్రాన్ని ఇంటింటా తిరుగుతూ ఇంటి యజమానులకు అందజేశారు. మాజీ ఎమ్మెల్యే ఉడుముల శ్రీనివాసులురెడ్డి వైసిపి నాయకులు కామసాని వెంకటేశ్వరరెడ్డి మాజీ మండల వైసీపీ కన్వీనర్ రాచమల్ల వెంకటరామిరెడ్డి సర్పంచ్ పిన్నికి పిచ్చయ్య ఎంపిటిసి సభ్యుడు చక్కెర వెలుగొండయ్యఎస్సీ సెల్ కార్ జిల్లా కార్యదర్శి సిరుగురి కోటేశ్వరరావు పాల్గొన్నారు.

విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణీ

శాలాంధ్ర-చీమకుర్తి : మండలంలోని ఆర్ ఎల్ పురం గ్రామం మరియు బండ్లమూడి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం రోటరీ క్లబ్ ఆఫ్ చీమకుర్తి అధ్యక్షుడు గొల్లపూడి చౌదరి చేతులమీదుగా పదవ తరగతి చదువుతున్న నూట పదిహేను మంది విద్యార్థిని విద్యార్థులకు యుటిఎఫ్ స్టడీ మెటీరియల్‌ను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో క్లబ్ ప్రధాన కార్యదర్శి మూర్తుల తిరుపతిరెడ్డి మాజీ కార్యదర్శులు అంబటి వీరారెడ్డి పి శ్రీనివాసమూర్తి, ముప్పూరి చలమయ్య ఆర్ఎల్ పురం స్కూల్ ప్రధానోపాధ్యాయులు స్వప్న రాజు బండ్లమూడి స్కూల్ ప్రధాన ఉపాధ్యాయులు టి.ఎల్ కాంతారావు ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు సిబ్బంది పాల్గొన్నారు.

చంద్రబాబు పర్యటనను అడ్డుకోవడం పిరికిపంద చర్య

గిద్దలూరు టీడీపీ ఇన్‌చార్జ్ ముత్తుముల

విశాలాంధ్ర-గిద్దలూరు : తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు సొంత నియోజకవర్గం అయినటువంటి కుప్పంలో పర్యటించ టానికి పర్మిషన్ కావాలని ఈ ప్రభుత్వం అడ్డుకోవటం పిరికిపంద చర్య అని గిద్దలూరు తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ ముత్తుముల అశోక్‌రెడ్డి తీవ్రంగా ఖండించారు. పట్టణంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద టీడీపీ శ్రేణులతో కలిసి, నల్ల బ్యాడ్జిలను కళ్ళకు కట్టుకొని, నిరసన తెలుపుతూ జగన్‌రెడ్డి విడుదల చేసిన చీకటి జీవో ప్రతులను దహనం చేశారు. వారు మాట్లాడుతూ టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు ఏడుసార్లు శాసనసభ్యులుగా గెలుపొందిన కుప్పం నియోజకవర్గానికి శాసనసభ్యుడిగా ప్రాతినిధ్యం వహిస్తున్నారు. అటువంటి రాష్ట్ర ప్రతిపక్ష నాయకుడిని తన నియోజకవర్గంలో పర్యటించకుండా అడ్డుకోవడం అంటే చాలా దుర్మార్గమైన చర్య అని, ఇది ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేయటమే అని అన్నారు. రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీకి, నారా చంద్రబాబు నాయుడుకి వస్తున్నా ప్రజా ఆదరణ తట్టుకోలేక, రాత్రికి రాత్రి జిఓ.నెం.1 ను చీకటి జీవోలను రిలీజ్ చేసి తెలుగుదేశం పార్టీ చంద్రబాబు సభలను అడ్డుకోవాలని వైస్సార్సీపీ ప్రభుత్వం పోలీసులను అడ్డుపెట్టుకుని కుట్ర చేసిందని, నిన్న రాజమండ్రిలో జగన్మోహన్‌రెడ్డి ఏ అనుమతులు తీసుకొని సమావేశం పెట్టాడో చెప్పాలని అన్నారు. ముసలి వాళ్లను సైతం పెంక్షన్లను తొలగిస్తాం అని బెదిరించి మరీ సభకు తీసుకెల్లి వారి రాక్షసత్వాన్ని చూపించారన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ టీడీపీ అధ్యక్షులు సయ్యద్ శానేశావలి, కంభం మండల టీడీపీ అధ్యక్షులు తోట శ్రీను, ఒంగోలు పార్లమెంట్ ఉపాధ్యక్షులు గోపారపు గోపాల్‌రెడ్డి, అధికార ప్రతినిధి షేక్ మహబూబ్ బాషా,రాష్ట్ర మైనార్టీ కార్యదర్శి షేక్ పెద్ద మస్తాన్,పార్లమెంట్ కార్యనిర్వాహక కార్యదర్శి కేతం శ్రీనివాసులు, 2వ వార్డు కౌన్సిలర్ బూనబోయిన చంద్రశేఖర్ యాదవ్, 7వ వార్డు కౌన్సిలర్ బిల్లా రమేష్ యాదవ్, 3వ వార్డు కౌన్సిలర్ పాలుగుళ్ల చిన్న శ్రీనివాసరెడ్డి, పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి బోయిలపల్లి కిషోర్, అధికార ప్రతినిధి అనప వీర శేఖర్, కార్యదర్శి కార్యదర్శి సుండీ వెంకట రమణ, గువ్వల రంగనాయకులు, ఎస్సి సెల్ అధ్యక్షులు గుర్రం దానియేలు, టీఎన్‌టీయూసీ అధ్యక్షులు ఉలాపు బాలచెన్నయ్య, మైనారిటీ అధ్యక్షులు షేక్ అహ్మద్ బాషా, రాష్ట్ర టీఎన్‌టీయూసీ కార్యదర్శి షేక్ మదార్ వలి,సీనియర్ టీడీపీ నాయకులు గుంటిక కొండయ్య యాదవ్,వీర్ల అల్లూరయ్య, నంది శ్రీనివాసులు, గోడి ఓబుల్‌రెడ్డి, కృష్ణారెడ్డి, కాపు నాయకులు బొజ్జా రంగనాథ్, మారుడి దిలీప్, టీడీపీ అధ్యక్షులు తలారి శ్రీనివాసులు, గులాం గోవింద్, వడ్లమాను సుబ్బారాయుడు, మండ్ల రంగనాయకులు, వలి, బచ్చనబోయిన సతీష్, రాబర్ట్ పాల్గొన్నారు.

ఎందరినో ఉన్నతులుగా తీర్చిదిద్దిన మాతృమూర్తి

- విద్యారంగ అభివృద్ధికి థెరీసమ్మ కృషి వెలకట్టలేనిది
- థెరిసా జార్జి ఆశయాల కోసం కృషి చేయాలి
- సంస్మరణ సభలో పలువురు వక్తలు

విశాలాంధ్ర-మార్కాపురం : వెనుకబడిన అణగారిన వర్గాల అభ్యున్నతి విద్యతోనే సాధ్యమని విద్యాసంస్థలు నెలకొల్పటం, తద్వారా ఎందరినో ఉన్నతులుగా తీర్చిదిద్దిన గొప్ప మాతృమూర్తి స్వర్గీయ చెరుకూరి థెరిసమ్మ అని పలువురు వక్తలు కొనియాడారు. గురువారం థెరీసమ్మ సంస్మరణ సభ జార్జి ఇంజనీరింగ్ కళాశాలలో ఎమ్మెల్యే కెపి నాగార్జునరెడ్డి అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా విద్యా రంగ అభివృద్ధి కోసం ఆమె చేసిన కృషిని పలువురు వక్తలు కొనియాడారు. ముందుగా ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. జిల్లాలోనే మొదటి ఇంజనీరింగ్ కళాశాలను నెలకొల్పటం అంటే అప్పట్లోనే జార్జి, థెరిసమ్మలకు ఉన్న ముందుచూపును కొనియాడారు. ఎందరినో విద్యావంతులుగా చేయటమే కాకుండా, తమ బిడ్డలను కూడా ఉన్నత విద్యావంతులుగా తీర్చిదిద్దారని అన్నారు. కర్నూలు, ఆత్మకూరు, మార్కాపురంలలో నెలకొల్పిన జార్జి విద్యాసంస్థల ద్వారా విద్యాభివృద్ధికి ఎంతో కృషి చేసారన్నారు. సురేష్ ఎమ్మెల్యేగా, మంత్రిగా ఎదగటమే కాకుండా సీఎం మనసులోనూ గొప్ప స్థానాన్ని సంపాదించుకున్నారని ఎంపీ మాగుంట అన్నారు. ఆదిమూలపు కుటుంబానికి అండగా ఉంటామని, ఇంకా గొప్పగా జార్జి థెరీసమ్మల ఆశయ సాధనకు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో థెరీసమ్మ కుమారులు రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్, డాక్టర్ ఆదిమూలపు సతీష్, ఒంగోలు పార్లమెంటు సభ్యులు మాగుంట శ్రీనివాస రెడ్డి, ఎమ్మెల్యేలు అన్నా రాంబాబు, కరణం బలరాం, సుధాకర్ బాబు, ఎమ్మెల్సీ డొక్కా మాణిక్య వర ప్రసాద్, జిల్లా పరిషత్ చైర్ పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ, రాష్ట్ర గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఎం.శేషగిరిరావు, రాష్ట్ర ఎస్సీ మాదిగ కార్పొరేషన్ చైర్మన్ కనకారావు, మాల కార్పొరేషన్ చైర్మన్ అమ్మాజీ, రెల్లి కార్పొరేషన్ చైర్మన్ మధుసూదన్, మార్కాపురం మాజీ ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి, మున్సిపల్ చైర్మన్ చిర్లంచర్ల బాల మురళి కృష్ణ, వైసీపీ రాష్ట్ర కార్యదర్శులు డాక్టర్ ఎం.షంషేర్ అలీభేగ్, వెన్నా హనుమారెడ్డి, లిడ్ క్యాప్ చైర్మన్ కాకుమాను రాజశేఖర్, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు బ్రహ్మయ్య మాదిగ తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయి క్రీడా పోటీల్లో 'కదిరి'

విశాలాంధ్ర-సీఎస్‌పురం : వెంకట రామన్నగూడెంలోని డాక్టర్ వైఎస్సార్ ఉద్యాన విశ్వవిద్యాలయంలో నాలుగు రోజులపాటు జరుగనున్న రాష్ట్ర స్థాయి క్రీడల పోటీలలో భాగంగా గురువారం సిఎస్ పురం కదిరి బాబురావు ఉద్యాన కళాశాల విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు. పిఇటి మాస్టర్ బందారు రవీంద్రబాబు, డాక్టర్ బసవరాజ్, అసిస్టెంట్ ప్రొఫెసర్స్ సుస్మిత, వింధ్య పాల్గొన్నారు.

మినుము, జొన్న పంటల పరిశీలన

విశాలాంధ్ర-పెద్దదోర్నాల : మండలంలోని అయినముక్కల గ్రామంలో సాగుచేసిన మినుము, జొన్న పంటలను మండల వ్యవసాయ అధికారి డి జవహర్ లాల్ నాయక్ గురువారం క్షేత్ర పర్యటన చేయడము జరిగింది. ప్రస్తుతం మినుము పంటలోసస్య రక్షణ చేర్యాల గురించి రైతులకు చెప్పడము జరిగినది. అలాగే రబి 2022-23 కాలంలో సాగు చేసిన పంటలకు ఈ క్రాప్ బుకింగ్ తనిఖీ చేయడము జరిగినది. ఈ కార్యక్రమంలో వీఏలు వీఆర్వోలు సర్వేయర్, రైతులు పాల్గొన్నారు.

స్వర్ణ సుబ్బారావు కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే స్వామి

విశాలాంధ్ర-టంగుటూరు : టంగుటూరు మండలంలోని యం నిడమనూరు గ్రామంలో ఇటీవల మృతి చెందిన స్వర్ణ సుబ్బారావు కుటుంబ సభ్యులను స్థానిక శాసనసభ్యులు డాక్టర్ బాల వీరాంజనేయ స్వామి గురువారం పరామర్శించారు. ఎమ్మెల్యేతో పాటు తెలుగుదేశం పార్టీ నాయకులు స్థానిక నాయకులు పాల్గొన్నారు.

గ్రంథాలయాలు ఆధునిక దేవాలయాలు

విశాలాంధ్ర-చీరాల : గ్రంథాలయాలు ఆధునిక దేవాలయాలని, నిరుద్యోగులకు, విద్యార్థులకు, దిక్సుచిలాగా గ్రంథాలయాలు ఉపయోగపడతాయని యాభై ఏళ్ల క్రితం ఎంతో ముందుచూపుతో యువజన గ్రంథాలయం స్థాపించడం అభినందనీయమని చీరాల ఆర్డీఓ సరోజిని అన్నారు. ఇపురుపాలెంలోని యువజన గ్రంథాలయంలో నిర్వహించిన నూతన సంవత్సర సభలో ముఖ్య అతిథిగా ఆర్డీఓ సరోజిని పాల్గొని నూతన సంవత్సర క్యాలెండర్ ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ గౌరవ అధ్యక్షులు రిటైర్డ్ ప్రిన్సిపాల్ నాగ విరభద్రాచారి అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ అధ్యక్షులు అందే మురళి వరప్రసాద్ మాట్లాడుతూ నిరుపేద విద్యార్థులకు డిజిటల్ సేవలు, ఉద్యోగ సాధనకు కౌన్సిలింగ్ కేంద్రం, విద్యార్థులకు విజ్ఞానంపై ఆసక్తి నెలకొల్పేందుకు టెలిస్కోప్ ఏర్పాటు చేశామని అన్నారు. తదనంతరం ఆర్డీఓ సరోజినిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సెక్రటరీ వరప్రసాద్, బత్తుల బ్రహ్మారెడ్డి, గాదె హరిహర రావు, విశ్రాంత పోలీసు అధికారి కట్టా రాజ్ వినయ్ కుమార్, కోట వెంకటేశ్వరరెడ్డిపాల్గొన్నారు.

వలంటీర్ మృతికి సంతాపం

విశాలాంధ్ర-కొమరోలు : కొమరోలు మండలం సూరవారిపల్లి పంచాయతీ ముట్టుపల్లి గ్రామానికి చెందిన వలంటరీ పందరబోయిన రాజేంద్రప్రసాద్ అనారోగ్యంతో మృతి చెందాడు. ఎంపీడీవో నరసయ్య,ఏవో శ్రీనివాస కుమార్, ఈవోఆర్డి రాధాకృష్ణ, ఎంపీటీసీ కామురి శ్రీనివాస్‌రెడ్డి వాలంటరీకి భౌతిక కాయానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పేదల సంక్షేమమే - జగనన్న ప్రభుత్వ లక్ష్యం

విశాలాంధ్ర-బల్లికురవ : అర్హులైన పేద ప్రజలంతదరికీ సంక్షేమ ఫలాలు అందించటమే కాకుండా పేద ప్రజల అభివృద్ధి ధ్యేయంగా ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్‌రెడ్డి అవిశ్రాంతంగా శ్రమిస్తున్నారు అని శాప్ నెట్ చైర్మన్ అద్దంకి నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బాచిన కృష్ణ చైతన్య అన్నారు. గురువారం స్థానిక ఎంపిడిఓ కార్యాలయంలో నూతనంగా మంజూరైన పెన్షన్ల పంపిణీ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా చైతన్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పేద ప్రజలకు సంక్షేమ పథకాలు అందుతుంటే ప్రతిపక్ష పార్టీ నాయకులకు కంట్లో కారం పడినట్లుగా కల్లబొల్లి కబుర్లు చెబుతూ ప్రజలను మభ్య పెట్టే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. అర్హులందరికీ అన్ని రకాల సంక్షేమ పథకాలు అందించటమే ప్రభుత్వ ధ్యేయమని, ఎవరికైనా ఏ ఒక్క సంక్షేమ ఫలం అందక కపోయినా ఆ విషయాన్ని వెంటనే సంబంధిత శాఖ అధికారులకు తెలియజేయడం ద్వారా తిరిగి దానిని పొందే అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. గతంలో ఎన్నడు లేనివిధంగా అర్హులైన ప్రతి ఒక్కరికి ఇంటి వద్దనే సంక్షేమ పథకాలు అందిస్తూ,దేశంలో ఎక్కడా లేనివిధంగా ఒకటో తేదీనే అవ్వతాతలకు ఇంటికి వెళ్లి పెన్షన్ ఇస్తున్న ఘనత కూడా ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డికే దక్కుతుందన్నారు. ఈ సందర్భంగా నూతనంగా మంజూరైన 239 మందికి పెన్షన్లను పంపిణీ చేశారు. మండలంలో మొత్తం 7857 మంది పెన్షన్ లబ్ధిదారులు ఉన్నారంటే పేద ప్రజల ఆర్థిక అభివృద్ధికి ప్రభుత్వం ఎంత చిత్తశుద్ధితో ముందుకు పోతుందో గమనించాలన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మో హన్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో కృష్ణ, ఈవోపీఆర్డి సీతామహాలక్ష్మి, సంతమాగులూరు మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ చింతల పేరయ్య, ఎంపీపీ బడుగు శ్రీలక్ష్మి, వైస్ ఎంపీపీ ఇప్పల వెంకటసుబ్బారెడ్డి, సర్పంచులు ధూళిపాళ్ళ బలి రామయ్య, ఏల్చూరి శివపార్వతి హరిబాబు, యం.కుసుమకుమారి రవికుమార్, పసల. అంజలి నాగేశ్వరరావు, బందారు. వెంకాయమ్మ గురవయ్య, మండల కో ఆప్షన్ సభ్యులు షేక్.శ్రీనువలి, మండల ప్రచార కమిటీ అధ్యక్షులు టి.నరేష్, నాయకులు కే.శంకర్‌రెడ్డి, మేడ శివదుర్గ, దివ్య, రామాంజనేయులు, అబ్బారెడ్డి బాలకృష్ణ, అబ్బారెడ్డి, వెంకటేశ్వర్లు వివిధ గ్రామాల ఎంపీటీసీలు పాల్గొన్నారు.

గ్రూప్ -1 పరీక్షకు పకడ్బందీగా ఏర్పాట్లు

విశాలాంధ్ర-ఒంగోలు టౌన్ : ఏపీపీఎస్సీ ఈ నెల 8వ తేదీన నిర్వహించనున్న గ్రూప్ -1 సర్వీసుల స్క్రీనింగ్ - పరీక్షకు పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని జిల్లా రెవెన్యూ అధికారి బి.చిన ఓబులేసు ఆదేశించారు. జిల్లాలోని 7 కేంద్రాలలో ఈ పరీక్షను నిర్వహించబోతున్నారు. గురువారం తన ఛాంబరులో ఆయన ప్రత్యేక సమీక్షా సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ఓ.ఎం.ఆర్. షీట్ల ద్వారా ఆఫ్లైన్ విధానంలో ఈ పరీక్ష ఉంటుందన్నారు. దీనికి సంబంధించి ఏ.పి.పి.ఎస్.సి. జారీ చేసిన ఆదేశాలను అందరూ పాటించాలని ఆయన స్పష్టం చేశారు. 8వ తేదీన ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు, తిరిగి 2 గంటల నుంచి 4 గంటల వరకు ఈ పరీక్షలు ఉన్నందున ఆయా కేంద్రాల వద్ద 144 సెక్షన్ విధించాలని పోలీసు అధికారులను ఆదేశించారు. బి.ఎఫ్-7 కోవిడ్ వేరియంట్ ద ృష్ట్యా పరీక్షా కేంద్రాలలో కోవిడ్ ప్రొటోకాల్ పక్కాగా పాటించాలని ఆయన చెప్పారు. ఆయా కేంద్రాలలోకి అభ్యర్థులను అనుమతించేటప్పుడు క్షుణ?ంగా తనిఖీ చేయాలని స్పష్టం చేశారు. నిబంధనలకు విరుద్ధంగా ఎలాంటి ఎలక్ట్రానిక్ పరికరాలను అభ్యర్థులు లోనికి తీసుకు వెళ్లకుండా చూడాలని చీఫ్ సూపరింటెండెంట్ కు ఆయన చెప్పారు. ఓ.ఎం.ఆర్. సీట్లు ఓపెన్ చేయడం, అభ్యర్థులకు పంపిణీ, తిరిగి వాటిని కట్టకట్టడం వంటి విషయాలలో ఎలాంటి పొరపాట్లు జరగకుండా జాగ్రత్తలు పాటించాలని అన్నారు. మాల్ ప్రాక్టీస్ జరగకుండా నిశిత పరిశీలన అవసరమన్నారు. ఈ సమా వేశంలో ఆయా కేంద్రాల చీఫ్ సూపరింటెండెంట్లు, లైజనింగ్ ఆఫీసర్లు పాల్గొన్నారు.

ఏపీఎస్ పీడీసీఎల్ సీఎండీను కలిసిన నాయకులు

విశాలాంధ్ర-కనిగిరి : కనిగిరి మార్కెట్ యార్డ్ కార్యాలయంలో గురువారం ఏపియస్ పీడిసియల్ సీఎండీ పద్మజనార్ధనరెడ్డిని ఉప్పలూరు పాలకులు కలిసి పుష్పగుచ్ఛంతో ఘనంగా సన్మానించారు. పట్టణంలో నూతనంగా 3 విద్యుత్ సబ్ స్టేషన్‌లు ఏర్పాటు చేయాలని, కనిగిరి మండలంలోని గ్రామాల్లో శిథిలావస్థలో చేరిన విద్యుత్ స్తంభాలను మార్చాలని కోరారు. అలాగే కాశీపురం, మాచవరం వార్డుల్లో 24 గంటలు విద్యుత్తు సౌకర్యం కల్పించాలని కోరారు. ఆయన సానుకూలంగా స్పందించి చర్యలు తీసుకుంటామనీ తెలిపారు. ఈ కార్యక్రమంలో కనిగిరి మున్సిపల్ చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్, జెడ్పీటీసీ మడతల కస్తూరిరెడ్డి, ఎంపీపీ దంతులూరి ప్రకాశం, ఎస్సీ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

ప్రతి అక్షరం ప్రజల పక్షం 'విశాలాంధ్ర'

డాక్టర్ ఆకుల నాగేష్

విశాలాంధ్ర-రాచర్ల : నేటి దినపత్రిక 'విశాలాంధ్ర' 2023 నూతన సంవత్సర క్యాలెండర్‌ను మండల కేంద్రమైన రాచర్ల-గిద్దలూరు, కంభం జాతీయ రహదారిలో అనుమల పల్లె వద్ద స్థాపించిన శ్రీ మంజునాథ ఆయుర్వేదిక్ ప్రైవేట్ లిమిటెడ్ హాస్పిటల్ నందు డాక్టర్ నాగేష్ ఆకుల క్యాలెండర్‌ను గురువారం ఆవిష్కరిం చడం జరిగింది. ఆయన మాట్లాడుతూ ప్రతి అక్షరం ప్రజల పక్షంగా నిలిచిన విశాలాంధ్ర దినపత్రిక చేస్తున్న కృషిని కార్మిక కర్షక పక్షాన నిలుస్తున్న 'విశాలాంధ్ర' క్యాలెండర్ తీసుకురావడం అభినంద నీయమన్నారు. వెనుకబడిన పశ్చిమ ప్రకాశంలో శ్రీ మంజునాథ ఆయుర్వేదిక్ హాస్పిటల్ నిర్మించి పేదలే నా దేవుళ్ళు అనుకొని అతి తక్కువ ఖర్చుతో వైద్యం చేస్తున్న డాక్టర్ ఆకుల గురించి ఎంత చెప్పినా తక్కువే అని 'విశాలాంధ్ర' విలేకరి కాకి అంకయ్య కొనియాడారు. అదేవిధంగా ఈ ప్రాంతంలోని ప్రజలు కూడా సుదూర ప్రాంతాలకు వెళ్లకుండా ఎలాంటి సైడ్ ఎఫెక్ట్ లేకుండా చికిత్స పొందుతున్నా మని ప్రజలు అనుకుంటున్నారని వార న్నారు. అనంతరం జర్నలిస్టులు వాసవి క్లబ్ రీజినల్ చైర్మన్ మాగులూరి శ్రీకాంత్, ప్రసాదు, ఖాదరవల్లి, ఆఫీస్ సిబ్బంది ఆకుల సాయికుమార్, నాగేంద్రబాబు, రామ్మోహన్, కాశీ రావు, ధర్మతేజ, రంగయ్య, రమణ, రమేష్‌లు పాల్గొన్నారు.

సీతారామయ్య చిత్రపటానికి నివాళి

విశాలాంధ్ర-నాగులుప్పలపాడు : మండలంలోని ఈదుమూడి గ్రామ వైఎస్సార్సీపీ సీనియర్ నాయకులు అక్కి సాంబయ్య తండ్రి అక్కి సీతారామయ్య ఇటీవల మృతిచెందారు. వారి చిత్రపటానికి గురువారం పూలమాలలు వేసి ఎంపీపీ అంజమ్మ కృష్ణారెడ్డి నివాళులు అర్పించారు. వారి వెంట వైసీపీ సీనియర్ నాయకులు పాలినేని కోటేశ్వరరావు, ఎంపిటిసి పొద పవన్, తోకల శ్రీనివాసరావు , ఝాన్సీ వొకేషనల్ జూనియర్ కాలేజీ ప్రిన్సిపాల్ పొట్టేటి అశోక్, బోలె అంజనేయులు, ఘట్టమనేని అశోక్ కుమార్, ముద్దన రవికుమార్, పేరాల చెన్నకేశవులు, అక్కేష్, అత్తంటి మోహన్ రావు నల్లూరి ప్రమోద్, నల్లూరి సుబ్బయ్య, తదితరులు ఉన్నారు.

అన్న క్యాంటీన్‌కు వంట సామాగ్రి

విశాలాంధ్ర-కనిగిరి : పేదల ఆకలి తీర్చేందుకు మాజీ ఎమ్మెల్యే తెదేపా ఇంచార్జ్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్న క్యాంటీన్‌కు తెలుగుదేశం పార్టీ నాయకులు గురువారం వంట సామాగ్రి అందించారు. కనిగిరి నియోజకవర్గ తెదేపా నాయకులు ముచ్చుమారి చెంచిరెడ్డి, నంబుల వెంకటేశ్వర్లు, బేరి పుల్లారెడ్డి రూ. 27 వేల వంట సామాగ్రిని అమరావతి గ్రౌండ్‌లో ఉగ్ర నరసింహారెడ్డికి అందించారు. ఉగ్ర మాట్లాడుతూ పేదలకు కడుపు నింపే అన్న క్యాంటీన్ ఏర్పాటుకు తెదేపా నాయకులు సహాయం చేయటం హర్షించే విషయం అన్నారు.

నేడు బాపట్లలో రౌండ్ టేబుల్ సమావేశం

విశాలాంధ్ర-చీరాల : దేశానికి స్వాతంత్ర్యం వచ్చి డెబ్బై ఏళ్ళు దాటినా నేటికి దేశంలోని ప్రజలను మతం పేరిట అనగదొక్కేందుకు అప్పటి పాలకులు 1998 మెమోను తెచ్చారని ప్రజా వేదిక రాష్ట్ర కార్యదర్శి గుమ్మడి ఏసురత్నం ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి బత్తుల శామ్యూల్ అన్నారు. గురువారం ఏఐటీయూసీ, ప్రజా వేదిక నాయకులు ప్రకటన విడుదల చేశారు. ప్రకటనలో వారు మాట్లాడుతూ ప్రజావేదిక, ఐక్య క్రిస్టియన్ జేఏసీ,ఏఐటీయూసీ సంయుక్త ఆధ్వర్యంలో కార్యాచరణ ప్రణాళిక నిర్మాణం చేసేందుకు బాపట్లలో నేడు రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించామని అన్నారు. 1998 మెమో అనేది ఎస్సి క్రైస్తవుల మెడలో వేలాడుతున్న కత్తి వంటిదని, ఎస్సిలు దళిత మేధావులు, ప్రజానాయకులు అందరు పాల్గొని తమ అభిప్రాయాలను తెలిపి ఈ ఉద్యమంలో భాగస్వాములు కావాలని అన్నారు. లౌకిక భారతదేశంలో ప్రతి పౌరుడికి మత స్వేచ్ఛ హక్కు ఉంటుందని ఒక మతానికి ముడివేసి ఒక వర్గాన్ని వేధించడం సరికాదని అన్నారు.జిల్లా వ్యాప్తంగా ఉన్న ఎస్సి క్రైస్తవులను ఐక్యం చేసి ఈ రౌండ్ టేబుల్ సమావేశంలో భవిష్యత్ కార్యాచరణ ప్రకటిస్తామని అన్నారు. వ్యవసాయ కార్మిక సంఘాలు, భారత కమ్యూనిస్టు పార్టీ నాయకులు ప్రజావేదిక నాయకులు, ఏపీ ఐక్య క్రిస్టియన్ జెఏసినాయకులు,ఎస్సి పాస్టర్లు పెద్దఎత్తున పాల్గొనాలని అన్నారు.

ఆమంచిని కలిసిన మండల నాయకులు

విశాలాంధ్ర-యద్దనపూడి : పర్చూరు నియోజకవర్గాన్ని నూతన ఇంచార్జ్‌గా అమంచి కృష్ణ మోహన్‌ని నియమించిన సందర్భంగా పందిళ్లపల్లి గ్రామంలో ఆయన గృహంలో యద్దనపూడి మండల ప్రజలు కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఆమంచిని కలిసిన నాయకులు యద్దనపూడి ఎంపీపీ పులగం రజిని, మండల సీనియర్ నాయకులు చిలుకూరి క ృష్ణయ్య, పర్చూరు నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షులు పాలెపోగు రాంబాబు, యద్దనపూడి మండల పార్టీ అధ్యక్షులు సన్నేబోయిన వెంకటప్పయ, వైస్ ఎంపీపీ బమాలా శాంసన్, పోలూరి ఎంపీటీసీ షేక్ ఖాసీం బుడే, యద్దనపూడి సొసైటీ ప్రసిడెంట్ నల్లపనేని వీరయ్య, వింజనంపాడు సర్పంచ్ తుబాటి బాల కృష్ణ, చిలుకూరిపాలెం నాయకులు జిల్లెలమూడి హరిబాబు, శ్రీకాంత్, గన్నవరం సర్పంచ్ పల్లెపోగు పోతురాజు, ఉపసర్పంచ్ చెరుకూరి వేణు, పెద్దజాగార్లమూడి ఉపసర్పంచ్ తమ్మ అమ్మిరెడ్డి, తనుబొద్దువారిపాలెం ఉపసర్పంచ్ తనుబొద్ది వీరారెడ్డి, మున్నంగివారిపాలెం సర్పంచ్ మున్నంగి బసివిరెడ్డి, అనంతవరం గ్రామ నాయకులు కొత్తపల్లి రామకృష్ణ, తన్నీరు బ్రమ్మ నాయుడు యద్దనపూడి మండల యస్‌సి సెల్ అధ్యక్షులు సవరపు వందనం వీరు మున్నంగి, గొర్రె సురేష్, పోలూరు యస్‌సి సెల్ నాయకులు బిళ్ళారంగా, మన్నెం రాంబాబు, యద్దనపూడి చిన్నారావు, బొబ్బేపల్లి రామకృష్ణ, పులగం చందు, నవీన్ బుల్లి, సుమం కలిశారు.

ట్యాబ్‌లు పంపిణీ

విశాలాంధ్ర-పీసీపల్లి : మండలంలోని పెదఅలవలపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పేరెంట్స్ కమిటీ చైర్మన్ చిన్నపాటి వెంకటేశ్వర్లు అధ్యక్షతన ట్యాబ్ల పంపిణీ కార్యక్రమం జరిగింది. పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న 40 మంది విద్యార్థిని విద్యార్థులకు ట్యాబ్లు పంపిణీ చేసినట్లు ప్రధానో పాధ్యాయురాలు జి.కరుణ కుమారి తెలిపారు. వారు మాట్లా డుతూ రూ.15000 రూపాయల విలువైన ట్యాబ్లు విద్యను అభ్యసించడానికి సులభరీతిలో అర్థమవ్వటానికి విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వం పంపిణీ చేయడం ఆనందకరనీయమని అన్నారు. పంచాయతీ సెక్రెటరీ చంద్రశేఖర్ మాట్లాడుతూ విద్యార్థుల కోసం ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుందని ప్రభుత్వ పథకాలు సక్రమంగా సద్వినియోగం చేసుకోవాలని విద్యార్థులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు ఎంపీటీసీ బందారు రామకృష్ణ వీఆర్వో ఖాన్ వెల్ఫేర్ అసిస్టెంట్ మహిళా కానిస్టేబుల్ శైలజ పిసీ కమిటీ మెంబర్లు తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

అర్హులందరికీ పింఛన్లు

వరికూటి అశోక్‌బాబు

విశాలాంధ్ర-జరుగుమల్లి : అర్హత ఉన్న ప్రతి అవ్వా తాతలకి కొత్త పింఛన్లు, సంక్షేమ పథకాలు అందించడమే వైసీపీ ప్రభుత్వ లక్ష్యమని కొండపి నియోజకవర్గం వైసీపీ ఇంచార్జ్ వరికూటి అశోకబాబు పేర్కొన్నారు. నూతనంగా పెంచిన వైఎస్సార్ పెన్షన్ కానుక పథకంలో భాగంగా గురువారం జరుగుమల్లి మండల ఎంపిడిఓ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సభకు ఎంపీడీఓ పి.రామకృష్ణ అధ్యక్షత వహించారు. ఈ సభకు ముఖ్య అతిథులుగా వరికూటి అశోకబాబు పాల్గొని ఆయన మాట్లాడుతూ అర్హత ఉన్న ప్రతి ఒక్కరిని ఆరు నెలలకు ఒకసారి గుర్తించడంతో పాటు ఇచ్చిన మాట ప్రకారం సీఎం జగన్మో హనరెడ్డి సంక్షేమ పథకాలను అందిస్తున్నారని తెలిపారు. చెప్పిన మాట ప్రకారం 2500రూ నుంచి 2750 రూ పెంచి కుల, మత,ప్రాంతీయ తత్వం లేకుండా అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి పింఛన్లు పంపిణీ చేయడమే వైసీపీ లక్ష్యమని, మండల పరిధిలోని 199 కొత్త పెన్షన్లు మంజూరు చేశామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపి బెల్లం నిర్మల, జెపిటీసి మాతంగి చంద్రలీల, ఏవోఆర్డి శ్రీనివాస్, బెల్లం సత్యం పాల్గొన్నారు.

ఈ సభలో వైసీపీ లో ఉన్న రెండు వర్గాలలో ఒక వర్గం ప్రోటోకాల్ వివాదం తెరపైకి తేచ్చింది. పెన్షన్ల పంపిణీ సభలో ఎలాంటి అర్హత లేనివారిని స్టేజీ పైన కూర్చున్నారని అర్హత ఉన్న వారిని స్టేజీ పైకి పిల్వలేదని, కొంతమంది ప్రజా ప్రతినిధులను కుడా పిలుపు లేదని మహిళా జిల్లా అధ్యక్షురాలు పల్లా అనూరాధ కొత్త వివాదం తెర పైకి తెచ్చింది. ఆమెతో పాటు వైసీపీ నాయకులు అనిల్ రెడ్డి, సర్పంచ్ పున్నారావు చింతలపాలెం సర్పంచ్ హరి పలువురు కార్యకర్తలతో ఎంపిడిఓ పి రామకృష్ణపై మాకు సమాధానం చెప్పాలని వివాదానికి దిగారు. అయన చిరునవ్వు తో మరో సారి జరగకుండా సూచుకొంటానని సమాధానం చెప్పారు.

రాష్ట్ర స్థాయి క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం

విశాలాంధ్ర-అర్ధవీడు : మండలంలోని పాపినేని పల్లెలో రాష్ట్ర స్థాయి క్రికెట్ టోర్నమెంట్ గురువారం ప్రారంభమైంది. తాజా, మాజీ ఎంపిపిలు మేడూరి వెంకట్రావు, నన్నెబోయిన రవికుమార్ యాదవ్ ప్రారంభించారు. గ్రామంలో వెలసిన శ్రీ శ్రీ శ్రీ అవదూత రామయోగి తాత పదవ వార్షికోత్సవ సందర్భంగా ఈ పోటీలు నిర్వహిస్తున్నారు. ఈ ప్రారంభోత్సవంలో గ్రామ పెద్దలు పి సుధాకర్‌రెడ్డి, పి.శ్రీనివాసరెడ్డి, రమణారెడ్డి, రఘునాధ్, బీరం రంగారెడ్డి, రమేష్ పాల్గొన్నారు.

గ్రామంలో దోపిడి దొంగలు

విశాలాంధ్ర-కంభం : కంభం మండలం నర్సిరెడ్డిపల్లి గ్రామంలో దోపిడి దొంగలు రెచ్చిపోయారు. గ్రామంలోని ఆంజనేయస్వామి, శివాలయంలో చోరీకి పాల్పడ్డారు. ఆలయాలలోని హుండీలను పగలకొట్టి అందులో ఉన్న పదివేల రూపాయలు నగదును దోచుకు వెళ్లారు. అంతేకాకుండా హుండీలను గ్రామ పరిసర ప్రాంతాలలోని పొలాలలో పడవేసి వెళ్లారు. గ్రామస్తులు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

ఎంపీ మాగుంటను కలిసిన ఎంపీపీ భూలక్ష్మి సుబ్బారెడ్డి

విశాలాంధ్ర-తర్లుపాడు : ఎంపీ మాగుంట శ్రీనివాసరెడ్డి, రాష్ట్ర పురపాలక శాఖ మాత్యులు ఆదిమూలపు సురేష్ మాతృమూర్తి తెజోరమ్మ యొక్క పెద్దకర్మ నిమిత్తం ఒంగోలు నుండి మార్కాపురం వచ్చే సమయంలో మార్గ మధ్యంలో ఉన్న కలుజువ్వలపాడు గ్రామంలో తర్లుపాడు మండల ఎంపీపీ సూరెడ్డి భూలక్ష్మి సుబ్బారెడ్డిలు పలువురు నాయకులు ఎంపీ మాగుంట శ్రీనివాస రెడ్డిని కలిసి ఆ గ్రామం లోని పార్టీ కార్యాలయానికి ఘనంగా స్వాగతించారు. ఈ సందర్భంగా అక్కడ చేరుకున్న పలువురు నాయకులతో ఎంపీ మాగుంట శ్రీనివాసరెడ్డి మండలంలో జరుగుతున్న అభివ ృద్ధి కార్యక్రమాల గురించి మరియు పలువురు యోగ క్షేమాల గురించి అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఎంపీపీ భూలక్ష్మి సుబ్బారెడ్డిలు మండల పరిధిలోని గ్రామాలల్లో ఉన్న స్మశాన వాటికల అభివృద్ధి మరి కొన్ని ఇతర సమస్యలపై అడగడం జరిగింది, పోతలపాడు సర్పంచ్ గాయం శ్రీనివాస రెడ్డి పోతల పాడు నుండి కనుజువలపాడు వరకు రోడ్డు మరమ్మతులు గురించి అడగడం జరిగింది, మండల సర్పంచుల సంఘం అధ్యక్షుడు మరియు కేతగుడిపి సర్పంచ్ దూదేకుల పెద్ద మస్తాన్ ఆర్‌ఓఆర్ ప్లాంట్ల గురించి ఆయన దృష్టికి తీసుకొచ్చారు. ఈ విధంగా పలువురు ప్రజా ప్రతినిధులు ఆయన కు తెలిపినసమస్యలపై ఆయన స్పందిస్తూ త్వరలో సమయం అధికారులతో చర్చించి సమస్యలకు పరిష్కారం మార్గం చేద్దామని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల వైఎస్ఆర్సిపి కన్వీనర్ మురారి వెంకటేశ్వర్లు, ఎంపీటీసీ తిరుపతి రెడ్డి, గ్రామ సర్పంచ్ శిఖామణి, కేతగుడిపి సర్పంచ్ డి పెద్ద మస్తాన్, పోతలపాడు గ్రామ సర్పంచ్ గాయం శ్రీనివాస రెడ్డి, రాగసముద్రం సర్పంచ్ రమణారెడ్డి పలువురు వైఎస్ఆర్సిపి నాయకులు ఎం కొండారెడ్డి, శివారెడ్డి, పార్టీ కార్యకర్తలు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

స్కూటీని ఢీ కొట్టిన కావేరి ట్రావెల్స్ బస్సు

- వ్యక్తి మృతి

విశాలాంధ్ర-సంతమాగులూరు : అద్దంకి నార్కెట్పల్లి హైవేలోని కొమ్మలపాడు గ్రామానికి చెందిన గంధం రవి (63) మృతి చెందాడు. వివరాల్లోకి వెళితే కొమ్మాలపాడు గ్రామానికి చెందిన గంధం రవి గురువారం తెల్లవారుజామున 5 గంటల ప్రాంతంలో ఇంటి నుండి బస్టాండ్ సమీపంలో గల డివైడర్ను దాటుతుండగా హైదరాబాద్ వైపు నుండి వస్తున్న కావేరి ట్రావెల్స్ బస్సు ఢీకొట్టడంతో స్కూటీ బస్సు ముందు భాగములో ఇరుక్కుపోయి బండి మీద ఉన్న గ్రంథం రవి ప్రక్కకు పడిపోయి అక్కడికక్కడే మృతి చెందాడు. స్థానికులు ఆ సమయంలో బస్టాండ్ సెంటర్లో టీ స్టాల్ల వద్ద టీకి వెళ్లి శబ్దాన్ని ఒక్కసారిగా అక్కడికి ఆ సంఘటన చూసి కుటుంబ సభ్యులకు మరియు స్థానిక పోలీస్ స్టేషన్‌కు సమాచారం అందించారు. సంఘటన స్థలానికి సంతమాగులూరు ఎస్సై నాగ శివారెడ్డి అక్కడికి చేరుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తూ పోస్టుమార్టం నిమిత్తం నరసరావుపేట ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. కుటుంబంలో సభ్యులు బంధువులు రోదనలతో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి.

జిల్లా కలెక్టర్‌ని కలిసిన సర్పంచ్

విశాలాంధ్ర-వెలిగండ్ల :

ప్రకాశం జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్, రెవెన్యూ అధికారిని సర్పంచ్ తాతపూడి సురేష్ బాబు బుధవారం మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛమిచ్చి సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పంచాయతీలో గ్రామంలో ఉన్న సమస్యలను ఆయనతో మాట్లాడారు. అనంతరం రెవెన్యూ సమస్యలపై ఆయనతో చర్చించారు. ఆయన వెంట పలువురు పాల్గొన్నారు.

సాయిబాబా ఆలయంలో ప్రత్యేక పూజలు- అన్నదానం

విశాలాంధ్ర-తాళ్లూరు : మండల కేంద్రమైన తాళ్లూరు పంచాయతీ పరిధిలోని కొత్తపాలెం గ్రామంలో గల షిరిడి సాయిబాబా ఆలయంలో గురువారం ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. ఉదయం నుండే ఆలయ పూజారి సాయిరాం బాబా మూల విరాట్‌ను పట్టు వస్త్రాలతో, పూలమాలలతో అందంగా అలంకరించి, కాకడా హారతి తదితర ప్రత్యేక కార్యక్రమాల ద్వారా పూజా కార్య క్రమాలను ప్రారంభించారు. తదనంతరం మండలంలోని వివిధ గ్రామాల నుండి భక్తులు పాల్గొని నైవేద్యాలతో ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. తదనంతరం తాళ్లూరు మిట్టవారిపాలెం గ్రామానికి చెందిన వెంకటరెడ్డి, అరుణ దంపతులు ఆలయంలోని భక్తులకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు.

పురోహిత సార్వభౌమ బిరుదు అందుకున్న చల్లా లక్ష్మణరావు

విశాలాంధ్ర-వేటపాలెం : వేటపాలెం మండలం రావూరిపేటకు చెందిన పురోహితులు అర్చక ప్రవర చల్లా లక్ష్మణరావు పురోహిత సార్వభౌమ బిరుదును అందు కున్నారు. కృష్ణ జిల్లా పెడనలో జరిగిన ఆంధ్రప్రదేశ్ దేవాంగ పండిత అర్చక పురోహిత పరిషత్ ద్వితీయ వార్షిక సర్వసభ్య సమావేశంలో లక్ష్మణరావుకు బిరుదును బుధవారం ప్రదానం చేశారు. సుమారు 35సంవత్సరాలుగా లక్ష్మణరావు పురోహితులుగా 30వేలకు పైగా శుభ కార్యాలను నిర్వహించినందుకు ఈ బిరుదును అంద జేసినట్లు పరిషత్ రాష్ట్ర అధ్యక్షులు చల్లా రామారావు తెలిపారు. చల్లా లక్ష్మణరావు రచించిన శ్రీ సతీదేవి ద్విపంచాయతన పూజా విధానం అను గ్రంధాన్ని దేవాంగ పండిత అర్చక పరిషత్ అధ్యక్షులు చల్లా రామారావు ఆవి ష్కరించారు. అనంతరం లక్ష్మణరావుని ఘనంగా సత్కరిం చారు. పలువురు దేవాంగ పురోహితులు లక్ష్మణరావుని గురువారం రావూరిపేటలోని నాగనంద ఆశ్రమంలో అభినందించారు. కార్యక్రమంలో రాష్ట్ర దేవాంగ సంఘం కార్యవర్గ సభ్యులు, పండితులు, పురోహితులు పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధులపై అవగాహన

విశాలాంధ్ర-నూజెండ్ల : సీజ నల్ వ్యాధులపైన అవగాహన సదస్సు, వైద్య శిబిరంను ఆయుష్ వైద్యాధికారి ఆర్.శ్రీని వాస్ గురువారం మండలంలోని ములకలూరులో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్షాకాలం, చలికాలంలో జలుబు, దగ్గు జ్వరాలు, కడుపునొప్పి వాంతులు, విరేచనాలు మొదలగు వ్యాధులు వస్తాయని, కాచి వడపోసిన నీటిని మాత్రమే తాగాలని, దోమ కాటు వలన వచ్చే వ్యాధులు మలేరియా ఫైలేరియా డెంగ్యూ చికెన్ గున్యా, స్వైన్ ఫ్లూ మొదలగు వ్యాధులు వస్తాయని దోమతెరలు వాడాలని తెలియపరిచారు. గ్రామస్తులకు వైద్య పరీక్షలు నిర్వహించి వ్యాధి నిరోధక శక్తిని పెంచుకోవడానికి ఆయుష్ మందులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామపెద్దలు కావూరి శ్రీనివాసరావు, లక్ష్మోజీరావు, కంచర్ల నారాయణ, అన్నలూరు కోటేశ్వరరావు, ఆయుష్ సిబ్బంది రాజశేఖర్, యోగా టీచర్ విజయలక్ష్మి పాల్గొన్నారు.

క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం

విశాలాంధ్ర-పిడుగు రాళ్ల: పట్టణంలోని కళ్లం టౌన్ షిప్‌లోని స్కాలర్స్ డిగ్రీ కళాశాల గ్రౌండ్‌లో సంక్రాంతి క్రీడా సంబరాలలో భాగంగా క్రికెట్ టోర్నమెంట్‌ను ప్రారంభించారు. ముఖ్యఅతిథిగా జిల్లా క్రికెట్ సెలెక్షన్ కమిటీ మెంబర్ నాగరాజు పల్నాడు హాస్పిటల్ డాక్టర్ చింత లపూడి అశోక్ కుమార్ పట్టణ వైస్ చైర్మన్ జలాలుద్దీన్, స్కాలర్స్ విద్యా సంస్థలు డైరెక్టర్‌లు శ్రీనివాసరెడ్డి, జగదీష్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ అవుల జనార్ధన్ రావు, కౌన్సిలర్స్ కోక్కెర శ్రీనివాసరావు, బాలస్వామి, క్రీడాకారులు జొన్నలగడ్డ రమేష్, పుల్లారావు, టోర్నమెంట్ ఆర్గనైజర్ రఫి, క్రీడాకారులు, క్రీడాభిమానులు తదితరులు పాల్గొన్నారు. 6 టీమ్‌లు పాల్గొన్నాయని కమిటీ సభ్యులు తెలిపారు.

పింఛన్ పెంపుతో ఆర్థిక భరోసా

విశాలాంధ్ర-శావల్యాపురం : ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి పింఛన్ సొమ్మును రూ.2500 నుంచి రూ.2750లకు పెంచి లబ్ధిదా రుల ఆత్మగౌరవంతో పాటు ఆర్థిక భరోసాను కూడా కల్పించాడని ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు అన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో పెన్షన్ వారోత్సవాల్లో భాగంగా వైఎస్సార్ పెన్షన్ కానుక పంపిణీ కార్యక్రమాన్ని గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సచివాలయ సిబ్బంది, వలంటీర్లు సమన్వయంతో పథకాలను ప్రజలందరికీ పార్టీలకతీతంగా అందజ ేయాలన్నారు. జగన్‌మోహన్ రెడ్డి మేనిఫెస్టోలో ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చడంతో పాటు ఇవ్వని హామీలను సైతం అమలు చేస్తున్నారని తెలిపారు. నా సొంత గ్రామంలో బాదుడే బాదుడు కార్యక్ర మంలో నేను గ్రామంలో ఒక్క తట్ట మట్టి కూడా పోయలేదని విమర్శిం చారని, నేను సభా ముఖంగా అడుగుతున్నాను నేను వేల్పూరుకి ఏమి చేశానో, నీవు నీ సొంత ఊరికి ఏమిచేశావో చర్చకు సిద్ధమా అన్నారు. అన్ని వర్గాల ప్రజలు సీఎంకు అండగా నిలిచి రానున్న ఎన్నికల్లో మళ్లీ ఆశీర్వదించాలని కోరారు. ప్రతిపక్షాలు ఎన్ని కుట్రలు, కుతంత్రాలు చేసినా జగన్‌ను ఎదుర్కోలేరన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ ముండ్ల మూరి సుహాసిని అనిల్ కుమార్, మాజీ ఎంపీపీ చుండూరి వెంకటే శ్వర్లు, మండల ప్రత్యేకాధికారి వెంకట రెడ్డి, ఎంపీడీఓ పేరుమీన శీతారామయ్య, తహశీల్దార్ షేక్ జాన్ సైదులు, ఎస్సై గర్నా రవికృష్ణ, ఏపీఎం వాసుబాబు ఉన్నారు.

పేదల బియ్యం బొక్కేస్తున్నారు

- రేషన్ అక్రమార్కులకు బాలినేని, అతని తనయుడు అండ దండలు
- జనసేన పార్టీ అధ్యక్షులు రియాజ్ విమర్శ

విశాలాంధ్ర-ఒంగోలు : పేదల కడుపులు నింపాల్సిన రేషన్ బియ్యాన్ని ఒంగోలు నగరంలో ఎమ్మెల్యే బాలినేని, అతని తనయుడి అండదండలతో వైసీపీ నాయకులు బొక్కేస్తున్నారని జనసేన పార్టీ జిల్లా అధ్యక్షులు షేక్ రియాజ్ ఒక ప్రకటనలో ధ్వజమెత్తారు.ఒంగోలు నగరం లో సిండికేట్ గా తయారై పేద ప్రజలకు అందవలసిన బియ్యాన్ని అక్రమంగా దోచుకుంటున్నారని, కావలికి చెందిన వ్యాపారుల వాహనాలు ఒంగోలు వచ్చి రేషన్ బియ్యాన్ని యథేచ్ఛగా తరలించుకుని పోతున్నారన్నారు. దీనిని అడ్డుకోవాల్సిన ప్రభుత్వ అధికారులు మామూళ్ల మత్తులో మునిగితేలుతూ రేషన్ బియ్యం అక్రమ రవాణాలను అడ్డుకోవడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. పేదవాడి కడుపునింప వలసిన బియ్యాన్ని అక్రమంగా కొల్లగొట్టి కోట్లుకి పడగలెత్తుతున్నారన్నారు. ఇదంతా మాజీ మంత్రి, వారి తనయుడు ఆధ్వర్యంలో జరుగు తుందని ఒంగోలు కోడైకుస్తుందన్నారు.ఒంగోలు నియోజక వర్గంలో ప్రజలు అభివృద్ధి అయితే జరగలేదు కానీ వైఎస్ఆర్సిపి నాయకులు మాత్రం అభివృద్ధి చెందారన్నారు. ఇటీవల గ్రోత్ సెంటర్ పరిధిలోని ఒక మిల్లులో అక్రమంగా రేషన్ బియ్యం పట్టుకున్న విజిలెన్స్ అధికారులు, పెద్దల ఒత్తిడితో ఆ కేసు మాఫీ చేసుకున్నారని ఆరోపణలు ఉన్నాయన్నారు. ఖాళీ స్థలం గా కనబడితే కబ్జా చేయాలి, అక్రమంగా మద్యం అమ్ముకోవాలి, రేషన్ బియ్యాన్ని పందికొక్కులాగా కొట్టేయాలి, బెదిరించి కాంట్రాక్టర్ల దగ్గర డబ్బులు దండుకోవాలి, ఇసుక అక్రమంగా కొట్టేయాలి అని వారి యొక్క మాజీ మంత్రి చెప్పిన సూత్రాలను పాటిస్తూ ముందుకు పోవాలనే లక్ష్యంతో వైసిపి నాయకులు ముందుకు సాగుతున్నారని ఆరోపించారు. ఇలాంటి వారికీ వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో ప్రజలకు తగిన బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు.

ముప్పళ్లపాడులో మెగా క్రికెట్ టోర్నీ

విశాలాంధ్ర-హనుమంతునిపాడు : మండల పరిధిలోని ముప్పళ్ళపాడు గ్రామంలో గురువారం క్రిస్మస్ మరియు నూతన సంవత్సర శుభాకాంక్షలు సందర్భంగా మెగా క్రికెట్ టోర్నమెంటును తొమ్మిదో రోజుల నుండి జరుగుతున్న క్రికెట్ టోర్నమెంట్‌లో గెలుపొందిన ముప్పళ్ళపాడు టీంకు మొదటి బహుమతి అందజేస్తున్న స్పాన్సర్ తెలుగు టీచర్ ముప్పళ్ళపాడు గ్రామానికి చెందిన ధూపాటి కోటీశ్వరరావు 15,116 రూపాయలను వారి చేతుల మీదుగా అందచేయడం జరిగింది. అలానే రెండో బహుమతి గెలుపొందిన రాళ్లపల్లి టీంకు రిటైర్డ్ హెడ్మాస్టర్ కోటపాటి శేషయ్య చేతులమీదుగా 10,116 రూపాయలు అందజేయడం జరిగింది. అలానే మూడో బహుమతి గెలుపొందిన చిన్న ముప్పళ్ళపాడు బి టీంకు వేశ పోగు కాంతారావు చేతుల మీదుగా 7,116 రూపాయలు అందచేయడం జరిగింది. ఈ సందర్భంగా బహుమతులను అందజేసిన వారు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లోని క్రీడాకారులను గుర్తించి తమ నైపుణ్యాన్ని పెంచుకోవాలన్నారు. అలానే గెలుపు ఓటములు ప్రాధాన్యత ఇవ్వకుండా తమలోని నైపుణ్యాన్ని క్రీడాకారులు మెరుగుపరుచుకోవాలన్నారు. అలానే క్రీడల ద్వారా యువతలు జాతీయ భావం పెంపొందించడంతోపాటు స్నేహ సంబంధాలు మెరుగుపడతాయన్నారు.

నేలను బట్టి చిరుధాన్యాల సాగు లాభదాయకం

విశాలాంధ్ర-తాళ్లూరు : మండలంలో నేలను బట్టి, వర్షపాతాన్ని బట్టి, నీటి వనరులను బట్టి, చిరుధాన్యాల రకాలను ఎంపిక చేసుకొని సాగు చేయడం రైతులకు లాభ దాయకంగా ఉంటుందని సర్పంచ్ మంచాల వెంకటేశ్వరరెడ్డి, మండల వ్యవసాయ అధికారి బి ప్రసాద్‌రావులు అన్నారు. మండలంలోని దారంవారి పాలెం గ్రామంలో గల రైతు భరోసా కేంద్రంలో గురువారం రైతులకు అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. వారు మాట్లాడుతూ చిరుధాన్యాలైన సజ్జ, రాగులు, కొర్రలు, సామలు, జొన్న, ఊదలు, ఆరికలు, ఆండు కొర్రలు తదితర దేశవాళీ రకాల ఎంపిక చేయడం రైతులకు ఉత్తమమని వారు అన్నారు. వ్యవసాయాధికారి ప్రసాదరావు మాట్లాడుతూ సజ్జలు హెచ్ హెచ్ బి 67, ఆర్ హెచ్ బి రకాలు 70 రోజుల పంటకాలంగా 12 క్వింటాళ్ల వరకు దిగుబడి లభిస్తుందని ఆయన అన్నారు. అదేవిధంగా రాగిలో గోదావరి, రత్నగిరి, భారతి 85 రోజుల పంటకాలంగా 14 క్వింటాళ్ల దిగుబడి, కొర్రలు - నరసింహారాయ, కృష్ణదేవరాయ, ప్రసాద్ లాంటి రకాలు 70 రోజుల పంటకాలంగా 10 నుండి 12 క్వింటాళ్ల దిగుబడి లభిస్తుందని, సామలో ఓఎల్ఎం 20,30, 203రకాలు 95 రోజుల పంటకాలంగా 8 క్వింటాళ్ల దిగుబడి, జొన్నలో సి ఎస్ హెచ్ 14, 15 ,16, 18 రకాలు 95 నుండి 105 రోజుల పంటకాలంగా 15 క్వింటాళ్ల వరకు దిగుబడి లభిస్తుందని ఆయన తెలిపారు. ఈ దేశవాళీ రకాల చిరుధాన్యాల సాగు ఏ కాలంలో అయినా పండించవచ్చని ఆయన సూచించారు. గ్రామ వ్యవసాయ సహాయకులు, రైతులు పాల్గొన్నారు.

ఉచిత వైద్య శిబిరం

విశాలాంధ్ర-ఒంగోలు టౌన్ : ఒంగోలు గుంటూరు రోడ్డులోని తెలుగు దేశం పార్టీ ఆఫీసు వెనుక ఉన్న శ్రీరామ్ మల్టీ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్‌లో ప్రతి నెల మొదటి గురువారం జరిగే ఉచిత వైద్య శిబిరంలో భాగంగా ఈ రోజు గురువారం మల్టీ స్పెషాలిటీ వైద్యులచే ఉచిత వైద్య శిబిరం జరిగింది. ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు జరిగిన ఈ ఉచిత వైద్య శిబిరంలో సుమారు 150 మంది రోగులు ఉచితంగా వైద్యాన్ని పొందారు. ఈ ఉచిత వైద్య శిబిరంలో ఎముకలు, కీళ్లు, నరములు, స్త్రీల సమస్యలు, జనరల్ మెడిసిన్, జనరల్ సర్జరీ సమస్యలు, ఛాతి, ఊపిరితిత్తులు, దంత సమస్యలు, బిపి, షుగర్, థైరాయిడ్ వంటి దీరెకాలిక వ్యాధులు, కొలెస్ట్రాల్, గుండె, కిడ్నీ, లివర్, నరాల సమస్యలు, మెదడు, పక్షవాతం, ఫిట్స్ వ్యాధులకు, ఫిజియో థెరపి సమస్యలకు వైద్య సేవలు అందించడం జరిగింది. ఇందులో అందరికీ ఉచిత ఓపి తో పాటు ఎముకల పటుత్వ పరీక్ష, గర్భిణీ స్త్రీలకు స్కానింగ్ పరీక్ష ఉచితంగా, రక్త పరీక్షలు, ఎక్స్‌రేలు రాయితీపై చెయ్యడం జరిగింది. ఈ మల్టీ స్పెషాలిటీ ఉచిత వైద్య శిబిరంలో - ఎముకలు, కీళ్లు, నరాల వైద్య నిపుణులు డాక్టర్ వంశీ కృష్ణ, గర్భకోశ, ప్రసూతి, సంతానలేమి, హైరిస్క్ ప్రెగ్నెన్సీ స్పెషలిస్ట్ డాక్టర్ శాంత కుమారి, జనరల్ అండ్ ఫ్యామిలీ ఫిజీషియన్, షుగర్, బిపి, థైరాయిడ్, కొలెస్ట్రాల్ వైద్య నిపుణులు డాక్టర్ సానల ధీరజ్ బాబు, జనరల్ మరియు లేపరోస్కోపిక్ సర్జన్ డా.సున్నపు విజయ్ కుమార్, ఊపిరితిత్తులు, ఛాతి, నెమ్ము, ఆయాసం వైద్య నిపుణులు డాక్టర్ నాగిడి కుమార్ వర్మ, డెంటల్ అండ్ కాస్మొటిక్ స్పెషలిస్ట్ డాక్టర్ సున్నపు నవీన, ఫిజియోథెరపీ, ఆక్యుపేషనల్ అండ్ రీహాబిలిటేషన్ స్పెషలిస్ట్ డాక్టర్ పొక్కిన గారి ఏడుకొండలు పాల్గొన్నారు.

వీర జవాన్ కుటుంబానికి శ్రద్ధాంజలి పత్రం

విశాలాంధ్ర-బేస్తవారిపేట : దేశ రక్షణ కోసం విశిష్ట సేవలందించి, వీర మరణం పొందిన వీర జవాన్ ఉలువ బాల వెంకటేశ్వర్లు కుటుంబానికి గురువారం తహశీల్దార్ కె శాంతి శ్రద్ధాంజలి పత్రం అందజేశారు. మండలంలోని జేబీ కృష్ణాపురం గ్రామానికి చెందిన స్వర్గీయ హావల్దార్ ఉలువ బాల వెంకటేశ్వర్లు 1999 డిసెంబర్ 6వ తేదీన ఆర్మీలో చేరాడు. 23 సంవత్సరాలుగా దేశ రక్షణ కోసం సేవలందించి గత సంవత్సరం ఫిబ్రవరి 20న వీర మరణం పొందారు. ఆయన సేవలను గుర్తించిన భారత సర్వోత్తమ సైన్యాధికారి జనరల్ మనోజ్ పాండే సాహెబ్ బాల వెంకటేశ్వర్లు కుటుంబాన్ని ఓదార్చి వారికి శ్రద్ధాంజలి పత్రం అందజేయవలసిందిగా నాయక్ సుబేదార్ జి రంగస్వామిని పంపించారు. ఈ సందర్భంగా స్థానిక మండల మాజీ సైనికుల కార్యాలయంలో మాజీ సైనికుల సంక్షేమ సంఘం మండల అధ్యక్షులు బొల్లా బాలిరెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశంలో గౌరవ అతిథిగా పాల్గొన్నా తహసీల్దార్ కె. శాంతి చేతులమీదుగా బాల వెంకటేశ్వర్లు కుటుంబానికి శ్రద్ధాంజలి పత్రం అందజేశారు. అనంతరం వారి ఆత్మకు శాంతి కలగాలని రెండు నిమిషాలు మౌనం పాటించారు. కార్యక్రమంలో మాజీ సైనికుల జిల్లా సెక్రెటరీ, మాజీ ఎంపీపీ పి వెంకటరాజు, పూనూరు గురువారెడ్డి, కామిరెడ్డి వెంకటరెడ్డి, అన్నం జనార్ధన్‌రావు, డి. నెమిలయ్య, స్వర్గీయ ఉలువ బాల వెంకటేశ్వర్లు తల్లి వెంకట లక్ష్మమ్మ, భార్య రామలక్ష్మి, కుమారుడు అరుణ్ కుమార్, కూతురు అక్షిత, 50 మంది మాజీ సైనికులు పాల్గొన్నారు.

99 సంవత్సరాల వృద్ధునికి పింఛను అందజేత

విశాలాంధ్ర-కొమరోలు : కోమరోలు మండలం రెడ్డిచెర్ల గ్రామంలో 99 సంవత్సరాల సీమోను అనే వృద్ధుడు ఉండటానికి ఇల్లు లేదు తినటానికి తిండి లేదు. గ్రామంలో పూటకు ఒక ఇంట్లో తింటూ జీవనం గడుపుతున్నారు ఇది గమనించిన అమ్మ ఫౌండేషన్ చైర్మన్ బొనేని వెంకటేశ్వర్లు వృద్ధుడిని గుర్తించి గతంలో గ్రామస్తులు సమక్షంలో అమ్మ సేవా సంస్థ తరపున అతను బతికి ఉన్నంతకాలం శాశ్విత పింఛన్ అందచేస్తాం అని మాట ఇచ్చారు. ఇచ్చిన మాట ప్రకారం గురువారం వృద్ధుడు ఉండే ప్రదేశానికి వెళ్లి నవంబర్ నెల పింఛన్ అమ్మసేవాసంస్థ టీం సభ్యుడు గ్రామ ఉప సర్పంచ్ గొంగటినాగశేషులు చేతులుమీదుగా అందజేశారు. బొర్రా ఈశ్వర్ కుమార్ మాట్లాడుతూ ఈ కార్యక్రమానికి ప్రతి నెలా వృద్ధుడు బ్రతికి ఉన్న అన్నిరోజులు తండ్రి స్థానంలో ఉన్న వృద్ధుడిని గుర్తించి వారికి 500రూపాయలు ఆర్థిక సహాయం చేయటానికి ముందుకు వచ్చిన అమ్మ ఫౌండేషన్ సేవా సంస్థ టీం సభ్యులు కమ్మనేతుల రాజుకి శ్రీమతి స్వప్న అనే దంపతులకు వారికి వారి కుటుంబసబ్యులకు ఫౌండేషన్ టీం తరపున ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. అలాగే మీ చుట్టుపక్కల పరిసర గ్రామాలలో వృద్ధులు, వికలాంగుల, నిరుపేద విద్యార్థులు ఎవ్వరైనా ఉంటే మా అమ్మ సేవా సంస్థ వారికి 9848841739కి కాల్ చేసి వివరాలు తెలియచేయండి అన్నారు. ఈ కార్యక్రమంలో అమ్మ ఫౌండేషన్ సేవా సంస్థ సభ్యులు, గొంగటి శేషులు యాదవ్ ,బొర్రా ఈశ్వర్ కూమర్ తదితరులు పాల్గొన్నారు.

ముత్తుములను మర్యాదపూర్వకంగా కలిసిన ఎస్సీ నాయకులు

విశాలాంధ్ర-గిద్దలూరు : పట్టణంలోని స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో టిడిపి ఇన్చార్జ్, మాజీ శాసనసభ్యులు ముత్తుముల అశోక్‌రెడ్డిని బెస్తవారిపేట మండలం, గలిజేరుగుళ్ళ గ్రామ పంచాయతీకి చెందిన ఎస్సి సోదరులు మర్యాదపూర్వకంగా కలిసి పూలమాల శాలువా వేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియచేశారు. ఈ సందర్భంగా అశోక్‌రెడ్డి వారితో కాసేపు ఆప్యాయంగా మాట్లాడి, గ్రామంలోని పలు అంశాల పై చర్చించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ టీడీపీ నాయకులు గుంటిక కొండయ్య యాదవ్, బెస్తవారిపేట మండల ప్రధాన కార్యదర్శి గుంటిక నరసింహ యాదవ్, మరియు గలిజేరుగుళ్ళ గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ ఎస్సి సెల్ నాయకులు కుంపటి బాబురావు, కుంపటి సుందరరావు, గంగారపు ఏసుదాసు, సొరకాయల యేసయ్య, సొరకాయల ప్రభాకర్, సొరకాయల రమేష్, బొడ్డు రమేష్, బొడ్డు సురేష్, గంగారపు ప్రసాద్, గంగారపు ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

ఆటల పోటీలను ప్రారంభించిన సబ్ కలెక్టర్

విశాలాంధ్ర-తర్లుపాడు : తర్లుపాడు మండలం కలుజువ్వలపాడులోని జవహర్ నవోదయ విద్యాలయం-2లో నిర్వహించే వార్షిక ఆటలు పోటీలకు ముఖ్యఅతిథిగా మార్కాపురం డివిజన్ సబ్ కలెక్టర్ శేతుమాధవన్ పాల్గొని ఆటల పోటీలను ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ విద్యార్థి దశలో విద్యతోపాటు క్రీడలు కూడా అవసరమన్నారు. ఈ క్రీడలు మానసికోలాసానికి, శరీర దారుఢ్యానికి చాలా ఉపకరిస్తుంది అని అన్నారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులను, విద్యాలయ ఉపాధ్యాయ బృందాన్ని ప్రశంసించారు. అనంతరం ఈ కార్యక్రమాన్ని గురించి విశిష్ట అతిథులుగా పాల్గొన్న కేంద్రీయ విద్యాలయ సంఘటన్ కార్యనిర్వహక ఉపయుక్తులు సిహెచ్ ప్రసాద్ రావు, రాజంపల్లి కేంద్రీయ విద్యాలయ ప్రిన్సిపల్ డా, జితేందర్ సింగ్ మీనా, మరియు స్థానిక కేంద్రీయ విద్యాలయ ప్రిన్సిపాల్ ప్రసన్నకుమార్‌లు ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో విద్యాలయ వైస్ ప్రిన్సిపాల్ రవికుమార్, పిఈటి ప్రభుదాస్ తదితరులు పాల్గొన్నారు.

ఇతర ప్రాంతాలకు వెళ్లే గృహ యజమానులు సమాచారం ఇవ్వాలి

- ఎస్సై బ్రహ్మనాయుడు

విశాలాంధ్ర-గిద్దలూరు : నగర పంచాయతీ, మండల పరిధిలోని ఆయా గ్రామాల గృహ యజమానులు పండగలకు, ఏదైనా గ్రామాలకు వెళితే తమకు సమాచారం అందించాలని యస్ఐ బ్రహ్మనాయుడు తెలిపారు. పండగలకు లేదా ఏ ఇతర కారణాలతో ఇతర ప్రాంతాలకు వెళ్లే గృహ యజమానులు మీ స్థానికంగా ఉన్న గ్రామ సచివాలయ మహిళా పోలీస్ కు కానీ, గిద్దలూరు పోలీస్ స్టేషన్‌లో సమాచారం అందించాలన్నారు. సమాచారం ఇవ్వబడిన గృహ యజమాని సంబంధిత ఇంటిపై నిఘా ఉంచడం జరుగు తుందని అన్నారు. గిద్దలూరు మండలంలోని గృహ యజమానులు గమనించా లని, దొంగతనాలు నిరోధించేందుకు పోలీసులకు ప్రజలు సహకరించాలని ఆయన కోరారు.మండలంలోని దేవాలయాలలో ఎప్పటికప్పుడు ఆలయ నిర్వాహకులు హుండీలో ఉన్న నగదు తీసి భద్రపరచుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఇటీవల దొంగతనాలు జరుగుతున్న నేపథ్యంలో ఆలయ నిర్వాహకులు జాగ్రత్త వహించాలని అన్నారు. సీసీ కెమెరాలు లేని దేవాలయాలలో,సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సీసీ కెమెరాలు ఉండి పనిచేయని వాటిని రిపేర్ చేయించుకొని అందుబాటులోకి తీసుకొచ్చుకోవాలని విజ్ఞప్తి చేశారు. రాత్రి వేళల్లో అనుమానస్పదంగా ఎవరైనా అపరిచిత వ్యక్తులు సంచరిస్తుంటే పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు.

రాష్ట్ర సర్పంచుల సంఘం కార్యవర్గ సభ్యురాలిగా పుష్పావతి రామయ్య ఎన్నిక

విశాలాంధ్ర-రెంటచిం తల: రాష్ట్ర సర్పంచుల సంఘం కార్యవర్గ సభ్యురాలిగా రెంట చింతల గ్రామ సర్పంచ్ పూజల పుష్పవతి రామయ్య ఏకగ్రీవం గా ఎన్నికయ్యారు. విజయవాడ లోని మాకినేని బసవన్నయ్య భవన్ లో గురువారం జరిగిన రాష్ట్ర సర్పంచ్ ల సంఘం అధ్యక్షుడు పాపారావు అధ్యక్షతన సమావేశంలో నూతన కార్యవర్గ సంఘం ఎన్నిక నిర్వహించారు. రాష్ట్రంలోని 13,842 సర్పంచ్ లతో త్వరలో సమావేశం నిర్వహించి, సర్పంచ్ లు ఎదుర్కొంటున్న పలు సమస్యల పరిష్కారానికి నూతన కార్యవర్గం కృషి చేస్తుందని ఈ సందర్భంగా ఆమె వెల్లడించారు. సమావే శంలో నారాయణపురం శ్రీనివాస్, పూజల రామయ్య తదితరులు పాల్గొన్నారు.

భార్యను కడతేర్చిన భర్త అరెస్ట్

విశాలాంధ్ర-మాచర్ల : కట్టుకున్న భార్యను బండరాయితో మోది హత్యకు పాల్పడిన నిందితుడిని అరెస్టు చేసినట్టు పట్టణ సీఐ టి.బాలకృష్ణ తెలిపారు. అర్బన్ సర్కిల్ కార్యాలయంలో బుధవారం ఆయన మాట్లాడుతూ పట్టణంలోని 1వ వార్డుకు చెందిన ఓలిపోయిన అంజలి(30)కి గురజాలకు చెందిన ఓలిపోయిన లక్ష్మయ్యతో 13 సంవత్సరాల క్రితం వివాహమైంది. రెండేళ్ల తరువాత భార్య అంజలిపై అనుమానం పెంచుకొని తరచూ గొడవకు దిగుతుండేవాడు. ఇటీవల పెద్దల సహకారంతో కొంతకాలం వీరిద్దరూ పట్టణంలోని జయంతి నగర్‌లో కాపురం ఉంచారు. అప్పటికి లక్ష్మయ్యలో మార్పు రాకపోవడం, తరచూ అంజలిపై చేయి చేసుకోవటం జరిగింది. ఇలా రోజురోజుకీ గొడవలు అధికం కావడంతో ఇద్దరు విడిపోయారు. అప్పటినుంచి భార్య అంజలిని హతమార్చేందుకు లక్ష్మయ్య పథకం పూనుకున్నాడన్నారు. అయితే గత నెల 31న పట్టణానికి చెందిన ఒక పాస్టర్ జయంతి నగర్‌లో పేదలకు ఉచితంగా బట్టల పంపిణీ కార్యక్రమం చేస్తున్నట్లు తెలియడంతో అంజలి తన ఇద్దరు పిల్లలతో అక్కడికి చేరుకుంది. సమాచారం అందుకున్న లక్ష్మయ్య అప్పటికే పథకం ప్రకారం అక్కడకు చేరుకొని మాయమాటలతో పిల్లలను దూరంగా పంపించాడు. వెంటనే పక్కనే ఉన్న ఎర్ర బండరాయితో అంజలి ముఖం, తలపై గట్టిగా మోది పారిపో యాడు. గమనించిన కాలనీవాసులు తీవ్ర గాయాలపాలై రక్తపు మడుగులో పడి ఉన్న అంజ లిని ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. అప్పటికే అంజలి మృతి చెందినట్లు వైద్యులు ధ్రువీ కరించినట్టు సీఐ పేర్కొన్నారు. మృతురాలి తల్లి వెంకటరమణ ఫిర్యాదు మేరకు లక్ష్మయ్యపై ఐపీసీ సెక్షన్ 302 కింద కేసు నమోదు చేసి రిమాండుకు పంపినట్లు ఆయన పేర్కొన్నారు. సమావేశంలో ఎస్ఐలు రంగన్ రాజన్, అరుణారెడ్డి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

చట్టవ్యతిరేక కార్యక్రమాలకు దూరంగా ఉండాలి

విశాలాంధ్ర-దుర్గి : విద్యార్థులు చట్ట వ్యతిరేకమైన కార్యకలాపాలకు దూరంగా ఉండాలని ఎస్సై టి.వెంకట రమణ అన్నారు. స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో గురువారం ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన యాంటీ ర్యాగింగ్, యాంటీ డ్రగ్స్, ఈవ్‌టీజింగ్ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ఎస్సై వెంకట రమణ మాట్లాడుతూ చట్టవ్యతిరేకమైన ర్యాగింగ్, మత్తు పదార్థాలు, ఈవ్‌టీజింగ్ వలన కలిగేనష్టాలు గురించి అవగాహన కల్పించారు. ఉత్తమ సమాజ నిర్మాణంలో విద్యార్థుల పాత్ర కీలకమైనదన్నారు. చట్టవ్యతిరేక కార్యకమాలకు విద్యార్థులు దూరంగా ఉంటూ ఉత్తమ పౌరులుగా ఎదగాలన్నారు. అనంతరం అధ్యాపకుల బృందం ఎస్సై వెంకటరమణను శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ సీహెచ్ వి.రమణ, ప్రోగ్రామ్ నిర్వాహకులు ఆర్‌వీఎస్ ప్రసాద్, వాహిని, లైబ్రేరియన్ బీవీ శేషగిరిరావు, సచివాలయ మహిళా పోలీస్, షేక్ నౌరీన్, సుధారాణి తదితరులు పాల్గొన్నారు.

అడ్డగోలు నిబంధనలు ఎత్తివేయాలి: సీపీఐ

విశాలాంధ్ర-సత్తెనపల్లి : వివిధ కుంటిసాకులతో పేదల సామాజిక పింఛన్లు ఎత్తివేసేందుకు అధికారులు సత్తెనపల్లి మున్సిపాలిటీ పరిధిలో అడ్డగోలు నిబంధనలు, కారణాలు చూపుతూ లబ్ధిదారులకు నోటీసులు పంపడం దారుణమని సీపీఐ పల్నాడు జిల్లా కార్యవర్గ సభ్యులు నరిశెట్టి వేణుగో పాల్ పేర్కొన్నారు. ఫించన్లు ఎత్తివేసే ప్రతిపాదనలు, నిబందనలను రాష్ట్ర ప్రభుత్వం ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. 1000 చదరపు అడుగుల నివాసస్థలం మించరాదని, కరెంటు బిల్లు, వాహనాలు, కుంటుబ సభ్యులలో ఉద్యోగులు ఉండరాదనే తదితర నిబంధనలు పెట్టి వడపోత ప్రారంభించారన్నారు. ఫించన్లు మంజూరై అనేక సంవత్సరాలుగా లబ్ధిపొందుతున్న వారు హఠాత్తుగా అనర్హులుగా ఎలా మారారో రాష్ట్ర ప్రభుత్వం, సంబంధిత అధికారులు వివరణ ఇవ్వాలన్నారు. తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం సామాజిక ఫించన్లు కోత, ఏరివేత పక్రియ, నోటీసులు జారీ చేసే విధానాన్ని ఉపసంహరించుకోవాలన్నారు.

అవకాశమిస్తే శ్రీవారికి సేవ చేస్తా

విశాలాంధ్ర-రెంటచింతల : అవకా శమిస్తే శ్రీవారికి సేవ చేస్తానని అంతా సీఎం జగన్‌మోహన్ రెడ్డి తీసుకునే నిర్ణయం మీదనే ఆధార పడి ఉంటుందని ఎమ్మెల్సీ జంగా కృష్ణమూర్తి అన్నారు. ఎంపీపీ దాసరి చౌడేశ్వరి స్వగృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గతంలో రెండు సార్లు టీటీడీ బోర్డు సభ్యునిగా పనిచేశానని, వైఎస్ పుణ్యాన రెండు సార్లు గురజాల నుంచి ఎమ్మెల్యేగా గెలుపొందానని, ఒకసారి ఎమ్మెల్సీగా అవకా శం కల్పించారని గుర్తుచేశారు. ఈ విలేకరుల సమావేశంలో ఎంపీపీ చౌడేశ్వరి, క్వారీ రామారావు, గుండా కిషోర్, కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.అదనంగా పేదలకు ఏమీచేయలేక పోయినా ఉన్న పథకాలను తీసివేయడం, కోతలు విధించడం ద్వారా వైసీపీ పేద ప్రజల వ్యతిరేక ప్రభుత్వంగా మారిందని విమర్శించారు.

అసైన్డ్ భూముల పరిశీలన

విశాలాంధ్ర-కారెంపూడి : మండ లంలోని నరమాలపాడు గ్రామంలో షెడ్యూల్ తెగలు వర్గానికి చెందిన 18 మంది రైతులు అసైన్డ్ భూము లు విస్తీర్ణం 25.56 ఎకరాలు భూమి సాగు చేసుకుంటున్నారు. ఈ భూములపై తమకు శాశ్వత భూ హక్కు కల్పించాలని ప్రభుత్వానికి దరఖాస్తు చేసుకున్నారు. ఆ దరఖాస్తు పరిశీలనలో భాగంగా గురువారం పల్నాడు జిల్లా జాయింట్ కలెక్టర్ శ్యాం ప్రసాద్ వారు సాగు చేసుకుంటున్న భూములను పరిశీలించారు. రైతులతో నేరుగా మాట్లాడారు. అనంతరం ఆ గ్రామ సరిహద్దులో ఉన్న వైకుంఠపురం కాలనీలోని ఎంపీయూపీ పాఠశాలను తనిఖీ చేశారు. విద్యార్థులతో ముఖాముఖి మాట్లాడారు. నాణ్యమైన విద్యను ఉపాధ్యాయులు అందించాలని సూచించారు. వైఎస్సార్ జగనన్న శాశ్వత భూహక్కు రక్ష పథకంలో భాగంగా ఆ గ్రామంలో జరుగుతున్న భూ రీ సర్వే పనులను ఆయన తనిఖీ చేశారు. మండల డిప్యూటీ తహశీల్దార్ కీర్తి సుధా స్రవంతి, సర్వేయర్ ఖాన్, నరమలపాడు వీఆర్వో ఎం.కోటేశ్వరరావు, రెవిన్యూ సిబ్బంది పాల్గొన్నారు.